కర్నూలు | నంద్యాల
వార్త
29 నవంబర్ . 2024 శుక్రవారం పేజీలు 4

# వైసీపీని వీడి 25 కుటుంబాలు.. టిడిపిలో చేరిక



ఆళ్లగడ్డ, నవంబర్ 28, ప్రభాతవార్త:

ఉయ్యాలవాడ మండలం గోవిందపల్లె గ్రామానికి చెందిన వైఎస్సార్‌సీపీ సర్పంచ్ సి ఉమాదేవి భర్త సి చంద్రశేఖర్‌రెడ్డి ఆద్వర్యంలో వైసీపీని వీడి సుమారు 25 కుటుంబాలు గురువారం టిడిపిలో చేరారు. వారికి ఎమ్మెల్యే భూమా అఖిల ప్రియ, టిడిపి యువ నాయకులు భూమా జగత్‌విఖ్యాత్‌రెడ్డి టిడిపి నాయకులు భార్గవ్‌రాంలు కండువా వేసి పార్టీలోకి ఆహ్వానించారు. అనంరతం పార్టీలో చేరిన చంద్రశేఖర్‌రెడ్డి మాట్లాడుతూ సిఎం చంద్రబాబు చేసే అభివృద్ధి పనులు, అలాగే ఎమ్మెల్యే భూమా అఖిల ప్రియ ఆళ్లగడ్డకు చేసే సేవలను చూసి వైసీపీని వీడి టిడిపిలోకి రావడం జరిగిందన్నారు. ఎమ్మెల్యే భూమా అఖిల ప్రియ మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ అంటే క్రమశిక్షణ కలిగిన పార్టీ అని పార్టీకి విధేయత చూపుతూ ప్రజా సేవలో ముందుకు సాగేవారికి మేం అండగ ఉంటామని ఆమె తెలిపారు.

# ప్రజాప్రతినిధుల కదలికలే.. టార్గెట్..!?

- గతంలో మాజీ మంత్రిని మావోల పేరుతో హత్య..?
- నల్లమలలో చీకటి సామ్రాజ్యపు నాయకుడిగా అవతారం
- శ్రీశైలం మాజీ ప్రజాప్రతినిధి ముఖ్య అనుచరుడుగా ఏకాచత్రాదిపత్యం
- ఎన్‌డిఏ కూటమి ప్రభుత్వం అధికారంలోకి రావడంతో దోపిడి, స్కామ్‌లు బయటపడుతాయనే కుట్ర..
- నల్లమలలో కార్యకలపాలకు కొమ్ముకాసేది ఎవరు ?
- నియోజకవర్గంలో అసలు ఏమి జరుగుతుంది
- తుపాకులు తీసుకవచ్చినా భయపడేదిలేదు కార్యకర్తలే ముఖ్యం





నల్లమలలో ప్రజాప్రతినిధుల కదలికలపై కలకలం రేపుతుంది. అక్రమంగా భీహార్ నుంచి ఆయుదాలు కొనుగోలు చేసి అక్రమంగా తరలిస్తున్న క్రమంలో తెలంగాణ పోలీసులకు పట్టుబడడంతో నంద్యాల జిల్లా పోలీసులు ఒక్కసారిగా అలెర్టు అయ్యారు. వీరి టార్గెట్ ప్రత్యార్థుల లేక ప్రజాప్రతినిధుల అనే కోణంలో దార్యప్తు చేయాల్సిన అవసరం ఎంతైన ఉంది. రాజకీయ విశ్లేషకులు, ప్రజాప్రతినిధులు బావిస్తున్నారు. గతంలో నల్లమలలో మావోయిస్టుల పేరుతో ఓ మాజీ మంత్రిని హత్య చేసిన నేపధ్యంలో మరోసారి నల్లమలలో చలమణి అవుతున్న నేత అరెస్టు కావడం భీహార్ నుంచి ఆయుదాలు కొనుగోలు చేయాల్సిన అవసరం ఎందుకు వచ్చింది. గతంలో తాను చేసిన హత్యలకు ప్రతికారంగా తనపై దాడులు చేస్తారనే ముందస్తు జాగ్రత్త పడ్డారా లేక రాజకీయ దుర్దుదేశంతో ప్రజాప్రతినిధులను టార్గెట్ చేశారనే కోనంలో దర్యాప్తులు చేస్తున్నారు.

ఆత్మకూరు, నవంబర్27, ప్రభాతవార్త:

గతంలో శ్రీశైలం మండలంలో ఏకచక్రదాదిపత్యం వహించి అనేక భూకబ్జాలు స్కామ్‌లకు పాల్పడిన నేత నేడు రాష్ట్రంలో ఎన్‌డిఏ కూటమి ప్రభుత్వం అధికారంలోకి రావడంతో నాటి అక్రమాలు బయట పడతాయనే విషయం తెలుసుకున్న నేత ఆయుదాలు కొనుగోలు చేశారంటూ తెలంగాణ సర్కార్ నిర్దారించింది.

**శ్రీశైలం నియోజకవర్గంలో చీకటి సామ్రాజ్యానికి ఆధిపతి ఎవరు..?**

నల్లమల ప్రాంతంలో మావోయిస్టుల ఉనికి కదలికలు లేవని చెబుకుంటూ వస్తున్న పోలీసులకు ఒక్కసారిగా ఉలుకిపాటు పడే విదంగా ఆ పార్టీ కార్యకాలపాలకు పాల్పడుతూ కుట్రపనే విదంగా తుపాకులు కొనుగోలు చేసి తీసుకొస్తున్న క్రమంలో పోలీసులకు పట్టుబడడంతో అసలు విషయం బయటికి వచ్చింది.



• వివరాలు 2లో

## దుర్గా సమేత భోగేశ్వరస్వామికి ఎమ్మెల్యే ప్రత్యేక పూజలు

**– భోగేశ్వరస్వామికి అభిషేకం చేసిన ఎమ్మెల్యే గౌరు చరితారెడ్డి**
**– అతిథి మర్యాదలతో స్వాగతం పలికిన ఆలయ ఈవో, సిబ్బంది**

గడివేముల, నవంబర్28, ప్రభాతవార్త;

మండలంలోని దక్షిణ కాశీగా పేరుపొందిన శ్రీ దుర్గా భోగేశ్వరస్వామిని గురువారంనాడు పాణ్యం నియోజకవర్గ ఎమ్మెల్యే గౌరు చరితారెడ్డి దర్శించుకున్నారు. ఎమ్మెల్యేకు ఆలయ సిబ్బంది పూర్ణకుంభంతో ఘన స్వాగతం పలికారు. కార్తీకమాసాన్ని పురస్కరించుకుని గురువారం ఎమ్మెల్యే దుర్గా సమేత భోగేశ్వరస్వామికి ప్రత్యేక పూజలు, ఆలయ ఆవరణలో శ్రీ చక్రానికి కుంకుమార్చన నిర్వహించారు. దుర్గా సమేత భోగేశ్వరస్వామికి పంచామృతాభిషేకం తదితర విశేష పూజలు నిర్వహించారు. ఆలయ ఈవో ఎల్.రామానుజన్, సిబ్బంది,ఆ లయ అర్చకులు శ్యాంసుందరశర్మ, గిరిధర్‌శర్మలు ఎమ్మెల్యేకు దుర్గా సమేత భోగేశ్వరస్వామి అనుగ్రహం, సకల ఐశ్వర్యాలు కలగాలని స్వామివారి తీర్థ ప్రసాదాలను అందజేసి ఆలయ అతిథి మర్యాదలతో శాలువాతో సత్కరించి దుర్గా సమేత భోగేశ్వర స్వామి మెమోంటోను అందజేశారు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ దేశం సత్యనారాయణ రెడ్డి, మాజీ ఎంపీటీసీ వంగాల శ్రీనివాస్‌రెడ్డి, చిందుకూరు సర్పంచ్ అనసూయమ్మ, బత్తుల సుభద్రమ్మ, హైమావతమ్మ, దుర్గా భోగేశ్వర మాజీ చైర్మన్ శ్రీనివాసులు, సిబ్బంది రమణ తదితరులు పాల్గొన్నారు.



## అణగారిన వర్గాల ఆశాజ్యోతి పూలే నివాళులర్పించిన.. కలెక్టర్ పి.రంజిత్ బాషా



కర్నూలు, నవంబరు 28, ప్రభాత వార్త : అణగారిన వర్గాల అభ్యున్నతికి, మహిళల విద్యాభివృద్ధికి కృషి చేసిన మహనీయుడు మహాత్మా జ్యోతిరావు పూలే అని జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా పేర్కొన్నారు. గురువారం మహాత్మా జ్యోతిరావు పూలే 134వ వర్ధంతి సందర్భంగా బిర్లా గేట్ కూడలి వద్ద ఉన్న మహాత్మా జ్యోతిరావు పూలే విగ్రహానికి జిల్లా కలెక్టర్ పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జ్యోతిరావు పూలే గారు అణగారిన వర్గాల అభ్యున్నతికి, సామాజిక అంతరాలను తొలగించేందుకు ఎంతో కృషి చేశారన్నారు. సమాజంలో సగభాగంగా ఉన్న స్త్రీలు అభివృద్ధి చెందకపోతే సమాజం అభివృద్ధి చెందదని పూలే భావించి, 1848 ఆగస్టులో బాలికలకు పాఠశాల స్థాపించి స్త్రీ విద్యను ప్రోత్సహించారన్నారు. 1873 సెప్టెంబరు 24న పూలే తన అనుచరులతో కలిసి అణగారిన వర్గాల ప్రజలకు సమాన హక్కులు పొందటానికి సత్య శోధక్ సమాజాన్ని పూలే స్థాపించారన్నారు.. సామాజిక తత్వవేత్త, ఉద్యమకారుడు, సంఘ సేవకుడైన జ్యోతిరావ్ పూలే మానవ హక్కుల కోసం ఎన్నో పోరాటాలు చేశారన్నారు.. అట్టడుగు, బడుగు, బలహీనవర్గాలకు అండగా నిలిచిన వ్యక్తి పూలే అన్నారు. జ్యోతిరావు పూలే ను స్ఫూర్తిగా తీసుకుని, వారి ఆశయాలను అనుసరించి ఉన్నత సమాజ నిర్మాణానికి కృషి చేయాలని కలెక్టర్ పిలుపునిచ్చారు. కార్యక్రమంలో బిసి సంక్షేమ అధికారి వెంకటలక్ష్మమ్మ, బిసి సంఘం అధ్యక్షుడు నక్కల మిట్ట శ్రీనివాసులు, బిసి సంఘాల నాయకులు పాల్గొన్నారు.

## నల్లమల అటవీ ప్రాంతంలో.. నాటుసార స్థావరాలపై ఎక్సైజ్ శాఖ అధికారుల దాడులు

**: 3,700 లీటర్ల బెల్లం ఊట 20 లీటర్ల నాటు సారా స్వాధీనం**
**: ఆత్మకూరు ఎక్సైజ్ సిఐ కిషోర్ కుమార్ ఆధ్వర్యంలో దాడులు**



**ఆత్మకూరు నవంబర్28 ప్రభాతవార్త** : నల్లమల్ల అటవీ ప్రాంతంలో నాటు సారా స్థావరాలపై ఆత్మకూరు ఎక్సైజ్ సీఐ కిషోర్ కుమార్ ఆధ్వర్యంలో నందికొట్కూరు ఎక్సైజ్ శాఖ అధికారుల ఆధ్వర్యంలో గురువారం నల్లమల్ల అటవీ ప్రాంతంలో ప్రత్యేక దాడులు నిర్వహించారు ఈ దాడుల్లో 3,700 బెల్లం ఊట 20 లీటర్ల నాటు సారా ధ్వంసం చేయడం జరిగిందని అన్నారు ఆత్మకూరు ఎక్సైజ్ సీఐ కిషోర్ కుమార్ మాట్లాడుతూ నంద్యాల జిల్లా ఎక్సైజ్ సూపరిండెంట్ వి రాముడు ఆదేశాల మేరకు నందికొట్కూరు ఆత్మకూరు ఎక్సైజ్ శాఖ అధికారులు కలిసి నాటు సారా తయారీ స్థావరాలపై మెరుపు దాడులు చేయడం జరిగిందన్నారు ఆత్మకూరు మండల పరిధిలోని నల్లమల్ల అటవీ ప్రాంతం సమీపంలోని భవనాసి వాగు,చిన్న ఒప్పి,పాత పశువుల దొడ్డి ప్రాంతాలలోనాటు సారా తయారీ చేస్తున్నట్లు శాఖ అధికారులకు సమాచారం రావడంతో వెంటనే ప్రత్యేక టీములతో కలిసి దాడి చేయడం జరిగిందని అన్నారు గ్రామీణ ప్రాంతాలలో నాటు సారా అమ్మకాలు విక్రయాలు జరిగితే వెంటనే ఎక్సైజ్ శాఖ అధికారులకు సమాచారం ఇవ్వాలని గ్రామీణ ప్రాంత ప్రజలకు ఎక్సైజ్ అధికారులు మీడియా ద్వారా తెలియజేశారు నాటు సారా అక్రమ రవాణాపై విక్రయాలు జరుపుతున్న వారి వివరాలు తెలిపితే ఆ విషయాలను గోప్యంగా ఉంచుతామని తెలియజేశారు నంద్యాల, నందికొట్కూరు, ఆత్మకూరు ఎక్సైజ్ సబ్ ఇన్స్పెక్టర్లు, వీరస్వామి, జగదీష్, బ్రహ్మయ్యఎస్.ఎం.డి. జఫ్రూల ఎక్సైజ్ శాఖ సిబ్బంది పాల్గొన్నారు

## రాష్ట్రంలోనే ప్రప్రథమంగా వర్చువల్ క్లాస్ రూం..

**: వర్చువల్ క్లాస్ రూం ట్రయల్ రన్ ను పరిశీలించిన జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా**




కర్నూలు, నవంబర్ 28, ప్రభాత వార్త : రాష్ట్రంలోనే ప్రప్రథమంగా వర్చువల్ క్లాస్ రూం ద్వారా జిల్లాలోని పదవ తరగతి విద్యార్థులకు బోధనా తరగతులు ప్రారంభం కానున్నాయి. గురువారం జిల్లా విద్యా శాఖాధికారి కార్యాలయం లో ఏర్పాటు చేసిన వర్చువల్ క్లాస్ రూం ట్రయల్ రన్ ను పరిశీలించిన జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా పరిశీలించారు..ఈ సందర్భంగా అబ్దుల్ కలాం పాఠశాల, ఇందిరా గాంధీ మెమోరియల్ పాఠశాల ల విద్యార్థులతో కలెక్టర్ సంభాషించారు. అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో వర్చువల్ విధానం ద్వారా పాఠశాలలలోని 10 వ తరగతి విద్యార్థులకు మెరుగైన విద్య అందించబోతున్నామన్నారు. అధునాతన సాంకేతిక పరికరాలతో జిల్లా కేంద్రంలోని జిల్లా విద్యాశాఖాధికారి కార్యాలయంలో ఒక స్టూడియోను ఏర్పాటు చేశామని తెలిపారు. జిల్లాలోని 352 ఉన్నత పాఠశాలల విద్యార్థులకు బోధన అందించేలా ఏర్పాట్లు చేస్తున్నామన్నారు. ఇప్పటికే 119 పాఠశాలలకు బోధన అందించేందుకు ఏర్పాట్లు పూర్తి అయ్యాయన్నారు..త్వరలో అన్ని పాఠశాలలకు కనెక్ట్ అయ్యేలా ఏర్పాట్లు పూర్తి చేస్తామన్నారు. వివిధ సబ్జెక్టులకు సంబంధించిన 42 మంది అనుభవజ్ఞులైన టీచర్లు వర్చువల్ విధానం ద్వారా బోధన అందించేందుకు ముందుకు వచ్చారని కలెక్టర్ తెలిపారు.

డిసెంబర్ 7న మెగా పేరెంట్స్ మీట్ జిల్లా వ్యాప్తంగా అన్ని పాఠశాలల్లోనూ డిసెంబర్ 7 వ తేదీన మెగా పేరెంట్స్ టీచర్స్ మీటింగ్ ఒక పండుగలా జరపాలని కలెక్టర్ విద్యాశాఖ అధికారులను ఆదేశించారు.. విద్యార్థుల ప్రగతి తెలుసుకోడానికి ఈ కార్యక్రమం ద్వారా వీలు కలుగుతుందని, విద్యార్థుల తల్లిదండ్రులు తప్ప కుండా ఈ కార్యక్రమానికి హాజరయ్యేలా చర్యలు తీసుకోవాలన్నారు. సూచనలు ఇచ్చారు. జిల్లా కలెక్టర్ వెంట జిల్లా విద్యాశాఖాధికారి ఎస్. శ్యామ్యూల్ పాల్, విద్యాశాఖ అధికారులు ఉన్నారు.

## పూలే స్ఫూర్తితో చంద్రబాబు నాయుడు పాలన సాగుతుంది



నంద్యాల,నవంబరు 28,ప్రభాతవార్తప్రతినిది

జ్యోతిరావు పూలే స్ఫూర్తితో రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు పాలన సాగుతుందని రాష్ట్రన్యాయ, ముస్లింమైనార్టి సంక్షేమ శాఖ మంత్రి యన్‌యండి ఫరూక్ అన్నారు. గురువారము జ్యోతిరావుపూలే వర్ధంతిని పురపస్కరించుకుని నంద్యాలలో అయన విగ్రహానికి పూలమాల వేసి నివాల్లు అర్పించారు ఈసందర్భముగా మంత్రి మాట్లాడుతూ మహాత్మాజ్యోతిరావు పూలే స్ఫూర్తితో సియం చంద్రబాబునాయుడు పాలన సాగిస్తున్నాడని చెప్పారు. ఇటీవల ప్రవేశపెట్టిన బడ్జెట్లుఓ వెనేకబడిన తరగతుల వారికి రూ 39 వేల కోట్లకు పైగా నిదులు కేటాయించడమే ఇందుకు నిదర్శనమన్నారు. చంద్రబాబురాకతోబిసిలకు మంచిరోజులు వచ్చాయని చెప్పారు. దేశం గరి ్వంచ దగ్గ సంఘం సంస్కర్తల్లో మహాత్మాజ్యోతిరావుపూలే ముందువరుపసలో ఉంటాడని చెప్పారు.

## ఓంకారేశ్వరుని దర్శించుకున్న జిల్లా కలెక్టరు రాజకుమారి గణియా



బండిఆత్మకూరు, నవంబర్ 28, ప్రభాతవార్తః

మండలంలో శ్రీగంగా ఉమా సమేత ఓంకారసిద్దేశ్వరస్వామివార్లను నంద్యాల జిల్లా కలెక్టరు రాజకుమారి గణియా గురువారం దర్శించుకున్నారు. ఆలయ అధికారి ఈఓ నాగప్రసాద్, అర్చకులు పూర్ణ కుంభంతో ఘనంగా స్వాగతం పలికారు. స్వామివారికి పంచామృత అభిషేకం, కుంకుమార్చన చేయించారు. అనంతరం కలెక్టరును శేషవస్త్రాలతో సత్కరించి తీర్థప్రసాదాలు అందజేశారు. ఎమ్మార్వో దోని ఆల్‌ఫ్రెడ్, విఆర్‌ఓ వెంకటేశ్వర్లు, చిన్న వెంకటేశ్వర్లు, యేసుపాదం, అబ్దుల్ కలాం, ఆలయ అర్చకులు తదితరులు పాల్గొన్నారు.

## కళాశాల స్థలాన్ని ప్రైవేట్ వ్యక్తులకు.. ఎలా ఇస్తారు




కర్నూలు హాస్పిటల్, నవంబర్ 28, ప్రభాతవార్తః

కర్నూలు ప్రభుత్వ మెడికల్ కళాశాలకు సంబంధించిన స్థలాన్ని ప్రైవేట్ వ్యక్తుల కోసం ఎలా ఇస్తారని మెడికల్ కళాశాల విద్యార్థులు నిరసనకు దిగారు. రోడ్డు విస్తరణ కోసం కర్నూలు మెడికల్ కళాశాల ముందున్న షాపులను తొలగించి మెడికల్ కళాశాలకు సంబంధించిన స్థలాన్ని కేటాయించాలని కర్నూలు మున్సిపల్ అధికారులు కోరడంతో వివాదం చెలరేగింది. కళాశాలకు సంబంధించి స్థలాన్ని ప్రైవేట్ వ్యక్తులకు ఎలా ఇస్తారని ఇప్పటికే కళాశాల గ్రౌండ్‌లో బయట వ్యక్తులు రావడంతో మహిళా విద్యార్థులు రావడం లేదని ఇప్పుడు బయటి వారికి షాపులు కేటాయింపు చేస్తే అసాంఘీక కార్యకలాపాలు జరిగే అవకాశం ఉందని జిల్లా అధికారులు ఈవివాదంపై చర్యలు తీసుకోవాలని విద్యార్థులు కోరుతున్నారు.

## శ్రీమఠం హుండీ ఆదాయం రూ.3.92 కోట్లు



మంత్రాలయం,నవంబర్ 28,ప్రభాతవార్త:

దక్షిణ భారతదేశంలో రెండవ తిరుపతిగా పేరుగాంచిన మంత్రాలయం శ్రీ రాఘవేంద్రస్వామి మఠంలో నవంబర్ నెలకు గాను రూ.3,92,58,940 హుండీ ఆదాయం వచ్చినట్లు శ్రీమఠం మేనేజర్ వెంకటేష్‌జోషి గురువారం విలేకరులకు తెలిపారు. 31రోజులకు గాను ఈ హుండీ ఆదాయం వచ్చినట్లు చెప్పారు.ఇందులో బంగారం 174.500 గ్రాములు,వెండి 1270 గ్రాములు భక్తులు కానుకల రూపంలో సమరి ్పంచినట్లు వెల్లడించారు.ఈ హుండీ ఆదాయాన్ని శ్రీమఠం బ్యాంకు ఖాతాలో జమ చేసినట్లు పేర్కొన్నారు.

## ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కుల పంపిణి

కర్నూలు అర్బన్, నవంబర్ 28, ప్రభాతవార్తః

ముఖ్యమంత్రి సహాయ నిధికి అర్హులైన బాధితులకు పాణ్యం ఎమ్మెల్యే గౌరుచరితారెడ్డి తన నివాసంలో చెక్కులను గురువారం పంపిణి చేశారు. ఈసందర ్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గత నెలలో కూడ కొంతమందికి సిఎం సహాయ నిధి చెక్కులను పంపిణి చేయడం జరిగిందని ఈరోజు మరికొంతమంది బాధితులు మొరస రాంమోహన్, కందుకూరి కృష్ణవేణమ్మ,షేక్ మహెబూబ్ బాష, ఏర్రం నాగన్న, కుమ్మరి పుల్లన్న, పఠాన్ బహిరుద్దిన్, పింజరి అమినాలకు ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులను అందజేయడం జరిగిందన్నారు. కూటమి ప్రభుత్వం భరోసా ఇస్తుందన్న నమ్మకం ప్రజలకుందన్నారు. ఈసందర ్భంగా బాధితులు ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు తెలిపారు.



## అన్నింటిని అమోదించి మినిట్స్‌లో సంతకాలు చేయించాల్సిన భాధ్యత కమీషనర్‌దే

**- ఆర్‌ధభ్యూఎస్‌కు రూ.1.70 కోట్ల బకాయిపై ఎమ్మెల్యే ఆగ్రహం**



నందికొట్కూరు,నవంబర్ 28,ప్రభాతవార్త:

అజెండాలోని అంశాలను అన్నింటిని ఫోరం అమోధించిందని వాటి అన్నింటికి మినిట్స్‌లో సంతకాలు చేయించాల్సిన భాధ్యత మున్సిపల్ కమీషనర్‌దేనని నియోజకవర్గం ఎమ్మెల్యే గిత్తా జయసూర్య అన్నారు. గురువారం పురపాలక సంఘ కౌన్సిల్ సాధారణ సమావేశం వైస్ చైర్మన్ మొల్లా రబ్బాని అధ్యక్షతన జరిగింది. 11 గంటలకు జరగాల్సిన సమావేశం చైర్మన్ వర్గం కౌన్సిలర్లు అందరు గైర్హాజరు కావడంతో 11.45 నిమిషాలకు ప్రారంభమైంది. సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరయిన ఎమ్మెల్యే మాట్లాడుతు 30వ తేదీ సమావేశం జరపాలని కమీషనర్‌కు తెలిపానని అయితే 30న చైర్మన్ అందుబాటులో ఉండరని కమీషనర్ చెప్పారని పట్టణాబివృద్ది సమస్యలు, కార్మికుల సమస్యలు చర్చించాల్సిన సమావేశం ఎప్పుడు పెట్టిన వస్తానని తెలిపానన్నారు. 28న నిర్ణయించి నట్లుగా నాకు సమాచారం ఇచ్చారని నేను వస్తూంటే ఫోరం లేదని వాయిదా పడుతుందని పుకార్లు సృష్టించారని అయితే నా ఫోరం నాకుంది అని రావడం జరిగిందన్నారు. అజెండాలో 34 అంశాలు ఉండగా 33 అంశాలకు సభ్యులు అమోదం తెలిపారు. 2వ వార్డు కౌన్సిలర్ జాకీర్‌హుశ్శేన్ మాట్లాడుతు మావార్డులో సెల్‌టవర్ ఏర్పాటు చేస్తున్నారని, దానిని స్తానికులు వ్యతిరేకిస్తూన్నారని అనుమతి ఇవ్వవద్దని కోరారు. ప్రస్తుతం ఉన్న కమేళా వలన ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని దానికి మున్సిపల్ స్థలం కేటాయించి జంతువధశాల ఏర్పాటు చేయాలని కోరారు. 1వ వార్డు కౌన్సిలర్ చిన్నరాజు క్రిస్మస్ వేడుకలు సంధర్భంగా ఎ.బి.యం.పాలెం, సి.యస్.ఐ.పాలెం లలో పారిశుధ్యం పనులు చేట్టాలని కోరారు. అలాగే 29వ వార్డులో మెటల్ రోడ్లు వేసి వదిలి పెట్టారని దీంతో ప్రమాదాలు జరుగుతున్నాయని కౌన్సిలర్ బాస్కర్‌రెడ్డి ఎమ్మేల్మే దృష్టికి తెచ్చారు.దీనిపై ఎమ్మెల్యే మాట్లాడుతు పట్టణ అభివృద్ధికి పూర్తి సహాకారం అంధిస్తానని, కొత్తబస్టాండు నుండి జెమ్మిచెట్టు వరకు డివైడర్లు, ఫ్లెడ్‌లైట్లు వేసేందుకు చర్యలు తీసుకుంటామని, పట్టణంలో మంచినీటి పరిష్కారం కోసం గతంలో టిడిపి నాయకులు మాండ్రశివానందరెడ్డి రూ.109 కోట్లతో అలగనూరు రిజర్వాయర్ నుండి 2 టిఎంసిల నీరు తెచ్చేందుకు టెండర్ పిలిచి పనులు చేపట్టారని, వైసిపి ప్రభుత్వం రివర్స్ టెండరింగ్ పేరుతో నాశనం చేశారని తిరిగి చేపట్టడం జరుగుతుందన్నారు. ఆర్‌ధభ్యూ ఎస్ కు రూ.1.70 కోట్లు బకాయి పెట్టడంపై ఎమ్మెల్యే ఆగ్రహం వ్యక్తం చేస్తూ దీనిపై పూర్తి సమాచారం నాకు ఇవ్వాలని అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమీషనర్ ఎస్.బేబి, కౌన్సిలర్లు వైస్ చైర్మన్ ప్రశాంతి, మందడి వాణి, దేశెట్టి సుమలత, కొండారెడ్డి విజయమ్మ, ధర్మారెడ్డి, షేక్ రేష్మ, కరిష్మా, శాంతకుమారి, మున్సిపల్ సిబ్బంది, వివిధశాఖల అధికారులు పాల్గొన్నారు.

## ప్రజాప్రతినిధుల కదలికలే.. టార్గెట్..!?

(మొదటి పేజీ తరువాయి ) :

శ్రీశైలం నియోజకవర్గంలో చీకటి సామ్రాజ్యానికి అదిపతి ఎవరు అనే చర్చ జోరుగా కొనసాగుతుంది. శ్రీశైలం నియోజకవర్గంలో ఆ నేతకు కొమ్ముకాస్తుంది ఎవరెవరు ఈ పార్టీ కార్యకలపాలు రెండు తెలుగు రాష్ట్రాలలో విస్తరించాయా లేక మావోయిస్టుల దళాలను ఏర్పాటు చేసేందుకు కదలికలు కొనసాగిస్తున్నారా అనే విషయాలను దర్యాప్తు చేయాల్సి ఉంది. ఆత్మకూరు, శ్రీశైలం, సున్నిపెంట, వెలుగోడు, బండిఆత్మకూరు, మహనంది మండలాలతో పాటు జిల్లాలో మరికొన్ని నియోజకవర్గాలలో ఆ పార్టీకి సానుభూతి పరులు ఉన్నారనే సమాచారం పై పోలీసులు గట్టిగానే నిఘా ఉంచారు.

**నల్లమలలో మావోయిస్టులు పేరుతో జోరుగా దందాలు...** అనే కథనాన్ని ముందస్తుగానే ప్రచురించిన తెలుగు జాతీయ వార్త దినపత్రికలో సెప్టెంబర్ 12వతేదిన నల్లమలలో ప్రముఖ విద్యా సంస్థలు, రియల్ఎస్టేట్ వ్యాపారులు, ప్రభుత్వ ఉద్యోగులు, రాజకీయ ముఖ్య నేతలను టార్గెట్ చేసి దందాలు కొనసాగిస్తున్నారనే విషయాన్ని హెచ్చరించింది. మాజీ మావోయిస్టుల సానుభూతిపరుల పనినేనా అంటూ భయందోళనకు గురవుతున్న శ్రీశైలం నియోజకవర్గ ప్రజలు అని హెచ్చరించింది. నల్లమలలో మావోయిస్టుల పేర్లు చెబుతునే రాజకీయ నాయకులను టార్గెట్ చేస్తూ ప్రజాప్రతినిధులు ప్రముఖ విద్యా సంస్థలతో హల్చల్చేసింది.

**తుపాకులు తెచ్చిన భయపడను నా కార్యకర్తలే నా లక్ష్యం.** అధికార పార్టీలో నియోజకవర్గంలో ప్రజాప్రతినిధులను టార్గెట్ చేస్తే చూస్తు ఉరుకునే ప్రసక్తే లేదంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు. తుపాకులు కొనుగోలు చేసి తెచ్చిన ఎవరికి భయపడే ప్రసక్తే లేదు. నా కార్యకర్తలే నా లక్ష్యం అంటూ నియోజకవర్గ అభివృద్ది కోసం పాటుపడుతూ వెళ్తాంటే తుపాకులతో బాంబులతో బెదరింపులకు గురి చేయాలని చూస్తే తాటతీయక తప్పదని ఆ ప్రజాప్రతినిధి ఘాట్గా మంగళవారం ఓ ముఖ్య సమావేశంలో ఆ పార్టీ నేతలను విమర్శించారు. అభివృద్దిని అడ్డుకుంటూ కార్యకర్తలను, నాయకులను బెదరింపులకు పాల్పడుతూ అక్రమాలు, దౌర్జన్యాలు, భూకబ్జాలు అసాంఘిక కార్యకలపాలకు కొమ్ముకాసిన అవినీతి అక్రమాలను చేసిన ఆ పార్టీ నేతలను వదిలిపెట్టే ప్రసక్తే లేదంటూ హెచ్చరిస్తున్నారు. ఏదిఏమైనప్పటికి నియోజకవర్గంలో ఇలాంటి అసాంఘిక శక్తులకు కొమ్ముకాసే ఆ పార్టీ నేతలను ప్రజలు నమ్మే పరిస్థితులో లేరని చర్చించుకుంటున్నారు.

## నిరక్ష్యరాస్యత నిర్మూలనకు మహాత్మాజ్యోతిరావు పూలే కృషి

**- పూలే ఆశయ సాధనకు కృషి చేద్దాం**

**గడివేముల, నవంబర్28, ప్రభాతవార్త;** నిరక్ష్యరాస్యత నిర్మూలనకు మహాత్మాజ్యోతిరావు పూలే అమర్నిశలు కృషి చేశారని టీడీపీ మండల కన్వీనర్ దేశం సత్యనారాయణరెడ్డి, దేశం నరేంద్ర, రామచంద్రరెడ్డి పేర్కొన్నారు. ఈ మేరకు గురువారం గడివేములలోని కార్యాలయంలో మహాత్మా జ్యోతిరావుపూలే వర్ధంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. వారు మాట్లాడుతూ పూలే ఆశయ సాధనకు ప్రతిఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు. పూలే అందరికీ ఆదర్శమని చెప్పారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు పాల్గొన్నారు.

## నేటి ఓటమి రేపటి గెలుపుకు తొలిమెట్టు

**కోవెలకుంట్ల, నవంబరు 28,ప్రభాతవార్త**

క్రీడా పోటీల్లో నేటి ఓటమి రేపటి గెలుపుకు తొలిమెట్టని బిసి ఇందిరారెడ్డి అన్నారు.గురువారము స్థానిక సెంట్ జోషఫ్ పాటశాల్లో నిర్వహిస్తున్న రాష్ట్ర జాతీయి స్థాయి యంగ్ మూడో పోటీలను ప్రారంబించి తిలకించారు. ఈసందర్బమునా ఆమె మాట్లాడుతూ క్రీడా పోటీల్లో గెలుపు ఓటమిలు సమానమేన్నారు. ఈ కార్యక్రమంలో విజయం సాదించిన విజేతలకు కాత్రిరెడ్డి మల్లికార్జునరెడ్డి బహుమతులకు వితరణ చేశారు. ఇందులోయంఈఓ వెంత్రామిరెడ్డి, పెనుఏగొండ రాజశేకరు, సాదిక్, కుళాయి, మురళీ, వాసగిరి,నాగేంద్ర, తదితరులు పాల్గొన్నారు.

## పేదింటి మహిళల అర్ధిక అబివృద్దికి ఎన్ని కష్టాలైన భరిస్తు నిరంతరం సేవ చేస్తాం

**నంద్యాల, నవంబరు 28,ప్రభాతవార్తప్రతినిధి**



పేదింటి మహిళల అర్ధికఅబివృద్ది కోసం ఎన్ని కష్టాలు అయిన పడుతునే సేవలు నిరంతరము కొనసాగిస్తామని శిల్పా సేవాసమితి చైర్మన్ శిల్పానాగినిరెడ్డి అన్నారు. గురువారము శిల్పా సేవాసమితి అద్వర్యంలో శిల్పా మహిళా సహకార్ బ్యాంక్ ద్వారా 200 మంది 21లక్షల61వేల రూపాయల చెక్కులను ఆమె మహిళలకు అందించారు. ఈసందర్భముగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో శిల్పానాగినిరెడ్డి మాట్లాడుతూ పేదింటి మహిళలను అర్ధికంగ అదుకునేందుకును ఎన్ని కష్టాలైనా ఓర్చుకుని వారికి నిర తరము సేవలు అందిస్తామన్నారు.తమకు కష్టాలు కష్టాలు వచ్చినా కూడా వారి శిల్పా కుటుంబానికి నమ్ముకున్నారు.అందుకే వారి నమ్మకాని వమ్ము చేయకుండా వారి అర్ధిక సోలంభన కోసం నిరంతముసేవలు అందిస్తామన్నారు గత 14 సంవత్సరాలుగా శిల్పా మహిళా సహకార్ బ్యాంక్ను నిరంతరాయంగా నిర్వహించడము సంతోషముగా ఉందన్నారు, రుణాలు తీసుకున్న మహిళలు క్రమం తప్పకుండా చెల్లించాలని తోటి మహిళలకు సహకారం అందించాలని కోరారు. గెలిచినా ఓడినా శిల్పాకుటుంబము ఎప్పుడు ప్రజల ముందు ఉంటూ సేవలను అందించడముకుగుతుందని తెలిపారు. అందరు బాగుండాలని అందులో ప్రతి ఒక్కరు ఉండాలని ఆకాంక్షించారు. భవిష్యత్తులో మరిన్ని సేవ కార్యక్రమాలుచేపడతామన్నారు. ఈ కార్యక్రమంలో శిల్పా సేవాసహకార్ బ్యాంకు డైరెక్టరు పూర్ణిమ,మేనేజరు హరిలీలశిల్పాసేవాసమితి మేనేజరు లక్ష్మినారాయణ సిబ్బంది పాల్గొన్నారు.

## బలహీన వర్గాల ఆశాజ్యోతి మహాత్మ జ్యోతిరావు పూలే

**జూపాడుబంగ్లా, నవంబర్ 28, ప్రభాతవార్త**

బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి మహాత్మ జ్యోతిరావు పూలే అని మండల వైఎస్ఆర్ పార్టీ నాయకులు వైస్ ఎంపిపి కృష్ణారెడ్డి, నాగార్జునరెడ్డి, రమణలు అన్నారు. జూపాడుబంగ్లాలో వైఎస్ఆర్ పార్టీ ఆధ్వర్యంలో జ్యోతిరావు పూలే 134 వ వర్ధంతి వేడుకలు గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు పూలే చిత్రపటానికి పూలమాలు వేసి నివాళ్లు అర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మహారాష్ట్రలోని అత్యంత వెనుకబడిన ప్రాంతంలో జన్మించి అగ్రవర్ణాల ఆదిపత్యపోరును ఎదుర్కొని వెనుకబడిన జాతులకు అండగా ఉండి పోరాడి జైలు శిక్ష అనుభవించారన్నారు. ఒక బ్రాహ్మణ మిత్రుని వివాహానికి వెళ్లి అత్యంత అవమానానికి గురై, ఆనాటి నుండి దళితుల అభ్యున్నతికి పోరాడిన వ్యక్తి మహాత్మా జ్యోతిరావు పూలే అన్నారు. ఆయన ఆశయ సాధనకైన ఆయన అడుగు జాడల్లో నడవాలని కోరారు. బడుగు, బలహీన, పీడిత వర్గాలను బహుజనులుగా సంఘటితం చేసిన సామాజిక న్యాయదర్శినికుడు, విప్లవమూర్తి పూలే అన్నారు. అక్షరాస్యత ప్రాధాన్యాన్ని గుర్తించి నిమ్నజాతులకు చదువు చెప్పించిన తొలి విద్యావేత్త ఆయనే అని పూలే సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో వైస్ఆర్సిపి నాయకులు తరుణ్కుమార్రెడ్డి,గోపాల్రెడ్డి, చిన్నమల్లయ్య,అర్ఎంపి డాక్టర్ ఎర్రన్న,సిపిఐ నాయకులు రమేష్, దినేష్, తదితరులు పాల్గొన్నారు.

## ఎయిడ్స్ దినోత్సవం సందర్భంగా ర్యాలీ

**జూపాడుబంగ్లా, నవంబర్ 28, ప్రభాతవార్త**

ప్రపంచ ఎయిడ్స్ దినోత్సవం సందర్భంగా మండల కేంద్రమైన జూపాడుబంగ్లాలో గురువారం హ్యాండ్స్ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో కస్తూరీభా పాఠశాల బాలికలు ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీ స్థానిక పిహెచ్సి నుంచి ప్రారంభమై క్వార్టర్స్ మీదుగా జూపాడుబంగ్లా బస్టాండ్కు చేరుకుంది. ముందుండు - చేయూతనివ్వు - గమ్యం చేర్చు, ఎయిడ్స్ అంటువ్యాధి కాదు, అంటించుకునే వ్యాధి, నిశ్శబ్దాన్ని చేధించండి, ఎయిడ్స్ తో ప్రమాదం పొంచివుంది..జాగ్రత్త, ఎయిడ్స్ గురించి తెలుసుకోండి, మిమ్ములను మీరే రక్షించుకోండి అంటూ విద్యార్థినిలు నినాదాలు చేశారు. అనంతరం బస్టాండ్లో బాలికలచే మానవహారం నిర్వహించి ప్రతిజ్ఞ చేయించారు. హెల్త్సూపర్వైజర్లు రాముడు, విజయలక్ష్మమ్మ, స్టాఫ్ నర్సు సరిత, ల్యాబ్టెక్నిషియన్ చెంచన్న, ఆరోగ్య కార్యకర్త సంతోషమ్మ, హ్యాండ్స్ స్వచ్ఛసంస్థ అకౌంటెంట్ రజియా, సులోచ, జమీలా,శ్యామల ,కస్తూరిభా పాఠశాల విద్యార్థినిలు పాల్గొన్నారు.

## 35 ప్యాకెట్ల అక్రమ రేషన్ బియ్యం పట్టివేత - సీఐ రమేష్బాబు

**కొలిమిగుండ్ల, నవంబర్28, ప్రభాతవార్త:** అక్రమంగా రేషన్ బియ్యాన్ని తరలిస్తున్న వ్యక్తితోపాటు వాహనాన్ని స్వాధీనం చేసుకున్నట్లు కొలిమిగుండ్ల సీఐ రమేష్ బాబు గురువారం తెలిపారు. ఈ సందర్భంగా సీఐ రమేష్ బాబు మాట్లాడుతూ కొలిమిగుండ్ల మండల పరిధిలోని పెట్నికోట గ్రామ నుండి గొర్విమానుపల్లెకు వెళ్లే రహదారిలో గల చిన్న కనుమ కట్ట వద్ద అవుకు మండలం కొండమనాయునిపల్లె గ్రామానికి గోపాలకృష్ణ అనే వ్యక్తి ఏపీ02 టీప 3383 నంబర్ గల బొలెరో వాహనంలో 35 ప్యాకెట్లలో 1400కేజిల అక్రమ రేషన్ బియ్యాన్ని అనంతపురం జిల్లా యాడికి గ్రామానికి చెందిన బాలు అనే వ్యక్తి వద్దకు తీసుకువెలుతుండగా వాహనాన్ని పట్టుకుని అక్రమ రేషన్ బియ్యాన్ని స్వాధీనం చేసుకుని కేసు నమోదుచేసినట్లు సీఐ రమేష్ బాబు తెలియజేశారు.

## ఉమెన్స్ ఫ్రెండ్లీ గ్రామంగా పాండురంగాపురం ఎంపిక

**- సంపూర్ణ సోలార్ విద్యుత్తు గ్రామంగా తీర్చిదిద్దేందుకు ప్రభుత్వం సిఫార్సు**

**నంద్యాల టెక్కె, 27 నవంబరు, ప్రభాతవార్త:** నంద్యాల మండల పరిధిలోని పాండురంగాపురం గ్రామం ఉమెన్స్ ఫ్రెండ్లీ గ్రామంగా ఎంపికైనట్లు ఎంపీడీఓ సుగుణశ్రీ సర్వసభ్య సమావేశంలో ప్రకటించారు. ఈ కార్యక్రమం కింద పాండురంగాపురంను అన్ని రంగాల్లో ఆదర్శంగా తీర్చిదిద్దేందుకు ప్రభుత్వం నిర్ణయించిందని అలాగే సంపూర్ణ సోలార్ విద్యుత్తు గ్రామంగా ఏర్పాటు చేయనుందని, సోలార్ విద్యుత్తు కోసం పైలెట్ ప్రాజెక్టు కింద పెద్దకొట్టాల గ్రామంను ఎంపిక చేసిందని సంపూర్ణ సోలార్ గ్రామంగా ఏర్పడితే ప్రభుత్వం రూ.3కోట్ల మేర నిధులు కేటాయిస్తుందని సమావేశంలో ఎంపీడీఓ వెల్లడించారు. నంద్యాల మండల ప్రజాపరిషత్తు కార్యాలయంలో గురువారం ఎంపీపీ శెట్టి ప్రభాకర్ అధ్యక్షతన జరిగిన సర్వసభ్య సమావేశానికి జిల్లా విద్యాశాఖ అధికారి జనార్ధన్రెడ్డి ప్రత్యేక అధికారిగా పాల్గొన్నారు. ప్రత్యేకాధికారి జనార్ధన్రెడ్డి మాట్లాడుతూ విద్యను అభ్యసించే విద్యార్థులకు పాఠశాలల్లో ఆహ్లాదకర వాతావరణం ఉండేలా చూసుకోవాలని, అలాగే గ్రామాల్లో ఏవైనా సమస్యలు ఉంటే పరిష్కరించేందుకు తన వంతు సహకారం అందించేందుకు ఎల్లవేళలా సిద్ధంగా ఉంటానని తెలిపారు. సమావేశంలో డిప్యూటీ తహశీల్దారు రామచంద్రుడు, ఎంఈఓ బ్రహ్మం నాయక్, వెలుగు ఏపీఎం గుర్రప్పడు, పీహెచ్సీ వైద్యులు డా.షాహెలంతో పాటు ఇతరశాఖల అధికారులు, సర్పంచులు, కో ఆప్షన్ సభ్యులు, ఎంపీటీసీలు, పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

## ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారమే లక్ష్యం

**చాగలమర్రి, నవంబర్ 28, ప్రభాతవార్త:** ఉపాధ్యాయుల సమస్యలు పరిష్కారమే లక్ష్యంగా పిఆర్టీయు పనిచేస్తుందని రాష్ట్ర కౌన్సిలర్ రవీంద్రారెడ్డి తెలిపారు. గురువారం చాగలమర్రి మండల పిఆర్టీయు ఉపాధ్యాయ కార్యవర్గ ఎన్నిక చేశారు. అధ్యక్షుడిగా ఆంజనేయరెడ్డి, ప్రధాన కార్యదర్శిగా మౌలాలి అధ్వర్యలో నిర్వహించారు. మొదట సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని పూర్తిచేసి ఎన్నికల పరిశీలకులుగా నారాయణమూర్తి, సుబ్బరాయుడులు వ్యవహరించారు. ఈసందర్భంగా ఎన్నికల అధికారి రవీంద్రారెడ్డి మాట్లాడుతూ పిఆర్టీయు నూతన మండల అధ్యక్షులుగా మౌలాలి, ప్రధాన కార్యదర్శిగా ఆంజనేయరెడ్డి, అసోసియేట్ అధ్యక్షులు దాదాపీర్, ఉపాధ్యక్షులు శ్రీనివాసులు, మహిళా అధ్యక్షురాలు సుధాకుమారి, కార్యదర్శులు భాస్కర్రెడ్డి, జలాబ్దిన్, రెహనా, కౌసర్ బేగం, జిల్లా కౌన్సిలర్లు ఓబులపతి, సుబ్రమణ్యం, రవిశంకర్రెడ్డి, మురళీమోహన్రెడ్డి, నబిసాబ్ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. నూతనంగా ఎన్నికైన సభ్యులను రాష్ట్ర కౌన్సిలర్ రవీంద్రారెడ్డి పూలమాలలు వేసి ఘనంగా సత్కరించారు.

## ఈనెల 29 లోపు అడ్మిషన్లకు ధరఖాస్తు చేసుకొండి

**కర్నూలు విద్య, నవంబర్ 28, ప్రభాతవార్త:**

ఉర్దూ యూనివర్సిటిలోని పీజీ కోర్సుల స్పాట్ అడ్మిషన్లకు ఈనెల 29లోపు ధరఖాస్తు చేసుకోవాలని డాక్టర్ అబ్దుల్ హాక్ ఉర్దూ యూనివర్శిటి రిజిస్ట్రార్ తెలిపారు. 2024-25 విద్యాసంవత్సరానికి పీజీ కోర్సుల్లో మిగిలిన సీట్లకు పీజీ సెట్లో అర్హత సాధించని మరియు పీజీ సెట్-24 పరీక్షకు హాజరు కాని అర్హత గల అభ్యర్థులతో స్పాట్ అడ్మిషన్ల కింద సీట్లు భర్తీ చేసేందుకు అనుమతిస్తు జివో నం.172ను రాష్ట్ర ఉన్నత విద్యాశాఖ ప్రభుత్వ కార్యదర్శి ఉత్తర్వులు జారీచేసినట్లు రిజిస్ట్రార్ ప్రొఫెసర్ వి లోక్ నాద్ గురువారం తెలిపారు. డా.అబ్దుల్ హాక ఉర్దూ యూనివర్శిటిలో 2024-25 విద్యాసంవత్సరానికి పీజీ కోర్సుల్లో పరిమిత సంఖ్యలో సీట్లు ఉన్న ఎం ఎ ఇంగ్లీషు, ఎం ఎ ఎకనామిక్స్, ఎం ఎ ఉర్దూ, ఎంఎస్సి కంప్యూటర్ సైన్స్, ఎం ఎస్ సి బాటని, ఎంఎస్సి జువాలజి, ఎంఎస్సి ఇండస్ట్రియల్ కెమిస్ట్రీలో పీజీ సెట్లో అర్హత సాధించని మరియు పీజీ సెట్-24కు హాజరుకాని అర్హత గల విద్యార్థులు స్పాట్ అడ్మిషన్స్ కింద అడ్మిషన్ పొందగలరన్నారు. అసక్తిగల విద్యార్థులు తమ ఒరిజినల్ సర్టిఫికెట్లతో ఉర్దూ యూనివర్శిటి కార్యాలయంలో హాజరయి ప్రభుత్వ నిబంధనల ప్రకారం అడిమ్షన్ పొందాలన్నారు. స్పాట్ అడ్మిషన్ల కింద అడ్మిషన్ పొందిన వారు ప్రభుత్వ ఫీజు రీయింబర్స్మెంట్ సదుపాయానికి అర్హులు కారన్నారు. వివరాలకు 8341511632. 9959758609లను సంప్రదించాలనాన్రు.

## వెల్దుర్తిలో మహారుద్ర మృత్యుంజయ హోమం



**వెల్దుర్తి,నవంబర్28,ప్రభాతవార్త :** వెల్దుర్తి పట్టణంలోని రాజరాజేశ్వరి (పశులోని )దేవాలయంలో గురువారం కార్తీక మాసం సందర్భంగా ధన్వంతరి జయంతిని పురస్కరించుకొని మహారుద్ర మృత్యుంజయ హోమం గ్రామపెద్దలు,116 జంటలతో వేదపండితుల మంత్రోచ్చరణల నడుమ నిర్వహించారు.ముందుగా శ్రీలక్ష్మి గణపతి హోమం,మహరుద్ర మృత్యుంజయహోమం, ధన్వంతరి హోమం,సుదర్శనహోమం, నవగ్రహ హోమం, కాలభైరవహోమం చేశారు.అదేవిధంగా బలిప్రధానం, మహాపూర్ణహుతి,యజ్ఞ ప్రదక్షిణ,వేద ఆశీర్వచనం జరిగింది.అనంతరం భక్తులందరికి అన్నదానం ఏర్పాటు చేశారు.ఆ హరిహరుని ఆశీర్వచనాలతో ప్రజలందరు ఆయురారోగ్యాలతో, సుఖసంతోషాలతో జీవనం సాగించాలని ఈ హోమం నిర్వహించినట్లు నిర్వాహకులు వెల్దుర్తి సేవాసమితి అధ్యక్షులు వి.ప్రశాంత్కుమార్ తెలిపారు.ఇంతటి మహాపుణ్యకార్యాన్ని మండల కేంద్రంలో పెద్దఎత్తున నిర్వహించడంపై గ్రామపెద్దలు బొమ్మనదశరథరామిరెడ్డి ప్రశాంత్ను అభినందించారు.ఈ కార్యక్రమంలో గ్రామపెద్దలు,మాజీ ఎంపిపి బొమ్మన దశరథరామిరెడ్డి దంపతులు,పూజాకార్యక్రమ నిర్వాహకులు వి.రామమూర్తి,సీతమ్మ, వి.ప్రశాంత్కుమార్ దంపతులు, గోపినాథ్నాయుడు,ఏ.క్రిష్ణకిరణ్,రాము ఆచారి,సుధ,పామయ్యయాదవ్, మహేంద్ర, సురేంద్ర, రాఘవేంద్రతో పాటు పలువురు దంపతులు తదితరులు పాల్గొన్నారు.

## చదువుతోనే ఏదైనా సాధించవచ్చు - హెచ్ఎం

**హోళగుంద, నవంబర్28, ప్రభాతవార్త:** చదువుతో ఏదైనా సాధించవచ్చునని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు నజీర్ అహమ్మద్ అన్నారు. ఈ సందర్భంగా నేషనల్ ఎడ్యుకేషన్ హ్యూమన్ రిసోర్స్ డెవలప్మెంట్ ఆర్గనైజనేషన్ ముంబాయి వారు నిర్వహించిన ఆల్ ఇండియా స్వచ్ఛభారత్ ఆర్ట్ కాంపిటీషన్లో 2024 జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నుండి దాదాపు 78 మంది విద్యార్థులు వివిధ కాంపిటీషన్లల్లో పాల్గొన్నరన్నారు. 9మంది విద్యార్థులు కాంపిటీషన్ ఫస్ట్గ్రేడ్ సాధించిన విద్యార్థులకు గోల్డ్మెడల్, సర్టిఫికెట్లు అందజేశామన్నారు. తరగతిలో, విద్యాబోధన అందిస్తున్న ఉపాధ్యాయులను దృష్టిలో ఉంచుకుని ప్రతి విద్యార్థి ఇటువంటి విజయాలు సాధించి ఉన్నత శిఖరాలకు ఎదిగి తమ తల్లిద ండ్రులకు, గ్రామానికి, పాఠశాల మంచి పేరు తీసుకురావాలని కోరారు. ఎస్ఏ రైటింగ్లో 8వ తరగతి విద్యార్థినిలు తస్లీమ్, సులేమా, ఎస్.నిధాఫాతిమా, డ్రాయింగ్, పెయింటింగ్లో 9వ తరగతి విద్యార్థినిలు బి.ఉజ్మాకౌసర్, జోయ మాహిన్ అలాగే కలరింగ్ కాంపిటీషన్లో 7వ తరగతి విద్యార్థి కె.విశ్వాస్, ఎం.పల్లవి, 9వ తరగతి విద్యార్థిని బి.టి.ఉమిజీక్రా, కె.హర్షితలు మెడల్స్ సాధించారు. మెడల్స్ సాధించిన విద్యార్థులను ఉపాధ్యాయులు, తోటి విద్యార్థులు, గ్రామస్తులు అభినందించారు.

## టీడీపీ సభ్యత్వం నమోదు చేసుకోండి

**- వైకుంఠం శివప్రసాద్**

**హోళగుంద, నవంబర్28, ప్రభాతవార్త:** హోళగుంద మండలంలో టీడీపీ నాయకులు, కార్యకర్తలు అందరు కలిసికట్టుగా టీడీపీ సభ్యత్వాన్ని నమోదు చేయించాలని వైకుంఠం శివప్రసాద్ అన్నారు. గురువారం ఆయన ఓ వివాహ వేడుకలో పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించారు. అనంతరం ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ వర్గ విబేధాలను వీడి అందరు కలిసికట్టుగా టీడీపీ సభ్యత్వాన్ని నమోదు చేయించాలని ఆయన సూచించారు. కూటమి ప్రభుత్వంతోనే రాష్ట్రాభివృద్ధి సాధ్యమవుతుందని ఆయన అన్నారు. ప్రతిఒక్కరు కష్టపడి టీడీపీ సభ్యత్వాన్ని నమోదు చేయించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎర్రిస్వామి, అయ్యప్ప, వలిబాషా, గిరి, సిద్దప్ప, గిడ్డి తిక్కస్వామి, తోక వెంకటేష్, రాము, మల్లికార్జున తదితరులు పాల్గొన్నారు.

## డిశంబర్ 4, 5 తేదీల్లో రైల్వే యూనియన్ ఎన్నికలు

**- రైల్వే మేనేజర్ వెంకటేశ్వర్లు**

**ఆదోనిలీగల్, నవంబర్28, ప్రభాతవార్త;** రైల్వే యూనియన్ ఎన్నికలు డిసెంబర్ 4, 5వ తేదీల్లో జరుగుతున్నట్లు ఆదోని రైల్వేస్టేషన్ మేనేజర్ ఎస్.వెంకటేశ్వర్లు పేర్కొన్నారు. గురువారం ఆయన ప్రభాతవార్తతో మాట్లాడుతూ ఆదోని రైల్వేస్టేషన్, మంత్రాలయం రైల్వేస్టేషన్కు సంబంధించి యూనియన్ ఎన్నికలు ఉన్నతస్థాయి అధికారుల మేరకు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. గుంతకల్ డివిజన్ అధికారుల ఆధ్వర్యంలోనే జరుగుతాయన్నారు. ఆదోని రైల్వేస్టేషన్కు సంబంధించి మంత్రాలయం ఎస్ఎంఆర్ ఆఫీసులో ఎన్నికలు జరుగుతాయన్నారు. ఉదయం 7 గంటలకు ప్రారంభమైన సాయంత్రం ఐదు గంటల వరకు ఎన్నికలు కొనసాగుతాయన్నారు. గతంలో 2013లో జరిగాయని, ఈ యేడాది డిశంబర్ 4, 5వ తేదల్లో యూనియన్ ఎన్నికలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఆర్గనైజేషన్ తరపున సౌత్ సెంట్రల్ రైల్వే సికింద్రాబాద్కు చెందిన సీహెచ్ శంకర్రావు, మర్రి రాఘవయ్యలు ఎన్నికల బరిలో కొనసాగుతున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా రైల్వేస్టేషన్ మేనేజర్ వెంకటేశ్వర్లు మాట్లాడుతూ రైల్వే కార్మికులు యూనియన్ను బలపరచాలని కోరారు. ఏదేమైనా రైల్వే స్టేషన్లలో పనిచేస్తున్న కార్మికుల సంక్షేమం కోసం రైల్వే యూనియన్లు కట్టుబడి ఉంటాయన్న విషయాన్ని తెలిపారు.

## హోళగుంద ఉన్నత పాఠశాలలో నాలుగు మీడియంలు కొనసాగించాలి

**:- ఎస్టీయు రాష్ట్ర కార్యదర్శి బంటనహాల్ నాగరాజు**

**ఆలూరు,నవంబరు 28,ప్రభాతవార్త :** ఆలూరు నియోజకవర్గంలోని హోళగుంద ఉన్నత పాఠశాలలో నాలుగు మీడియంలు కొనసాగించాలని ఎస్టీయు రాష్ట్ర కార్యదర్శి బంటనహాల్ నాగరాజు అన్నారు. గురువారం ఆలూరు పట్టణంలోని ఏపి మోడల్ స్కూల్లో ఎస్టీయు ఆలూరు తాలుక వార్షిక కౌన్సిల్ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో నాగరాజు మాట్లాడుతూ అపార్పై వివిధ రకాల ఇబ్బందులు ఉన్న విషయంపై చర్చ,సిబిఎస్ఈ సిలబస్ వివిధ రకాల మీడియంలను కొనసాగింలని,ఎస్ఎస్సి పరీక్షల మీడియంపై,పరీక్ష రాసే విధానంపై స్పష్టత ఇవ్వాలని,కాంప్లెక్స్లు మార్పు గురించి వివరణ మరియు పాతవే కొనసాగించాలని,పెండింగ్లో ఉన్న ఆర్థిక బకాయిలువెంటనే చెల్లించాలని,ఐఆర్ 30శాతం చెల్లించాలని మరియు ఆర్థిక బకాయిలపై వివరణ,సింగల్ టీచర్ల సమస్యలపై స్పష్టత ఇవ్వాలని,విద్యావాలంటీర్ల వ్యవస్థను పునరుద్దరించాలని,గురుకుల పాఠశాలకు సంబంధించిన సీనియార్టీ లిస్ట్ ప్రకారం ఉపాధ్యాయులకు పదోన్నతులు కల్పించాలని,గురుకుల సమయపాలనపై స్పష్టత ఇవ్వాలని,డిఎస్సి 2018డేట్ ఆఫ్ జాయినింగ్పై స్పష్టత ఇవ్వాలని,అంకిరెడ్డి పల్లెలో జరిగిన ఎస్ఎస్సి పరీక్షల్లో నష్టపోయిన ఉపాధ్యాయులకు న్యాయం చేయాలని అందరు ఏకగ్రీవ తీర్మాణం చేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు వెంకటేష్,నాగరాజు,కలందర్, ధనుంజయ్, రమేష్,ఈరన్న,హనుమంతప్ప,మూస,రామదాసు,ఆలూరు,చిప్పగిరి,హాలహర్వి,హోళగుంద మండలాల నుండి ఎస్టియు ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## పంట వేసిన ప్రతిరైతు పొలాన్ని పంట నమోదు చేయాలి

**:- వ్యవసాయ సహాయ సంయుక్త సంచాలకులు మోహన్ విజయ్కుమార్**

**పత్తికొండ,నవంబరు 28,ప్రభాతవార్త :** పంట వేసిన ప్రతిరైతు పొలాన్ని పంట నమోదు చేయాలని వ్యవసాయ సహాయ సంయుక్త సంచాలకులు మోహన్ విజయ్కుమార్ అన్నారు. గురువారం వ్యవసాయ డివిజన్ పరిధిలోని అన్ని మండలాల రైతు సేవ కేంద్రాల సిబ్బందికి శిక్షణ ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ డిఆర్సి ఏడిఏ మరియు డిఆర్సి ఏఓ మరియు సైంటిస్టుల ద్వారా ప్రస్తుతం రబీ సీజన్లో పండించే పంటలకు ముఖ్యంగా పప్పుశనగ,వేరుశనగ,పత్తి,మిరప,టమోటా,ఉల్లి పంటలపై పంటలు పండించే యాజమాన్య పద్దతులు వాటి నివారణ చర్యలపై సిబ్బందికి శిక్షణ ఇచ్చినట్లు తెలిపారు. గంజాయి పంటలు ఎవరైనా పండించినట్లు సమాచారం వస్తే వారిపై ప్రభుత్వ ఆదేశాల మేరకు కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. పంటనమోదు చేసే సమయంలో ఎవరైనా గంజాయి పంటలు పండిస్తున్నట్లయితే రైతు సేవా కేంద్ర సిబ్బంది అధికారులకు తెలపాలన్నారు. అలాగే రబీ పంటల భీమా,ఇన్సూరెన్స్ మీద రైతులకు అవగాహన కల్పించాలన్నారు. ఈ కార్యక్రమంలో డివిజన్లోని డివిజన్లోని డిఆర్సి ఏడిఏ కర్నూలు వెంకటేశ్వర్లు,అగ్రనమీ ఏడిఏ కర్నూలు బాలవర్ధిరాజు,డిఆర్సి ఏఓ శశిధర్రెడ్డి,సైంటిస్టులు మౌనిక,నాగసరోజ,నంద్యాల డిఆర్సి డివిజన్లోని అన్ని మండలాల వ్యవసాయాధికారులు,విస్తరణాధికారులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు సైబర్ క్రైమ్ పట్ల అవగాహన సదస్సు

**బనగానపల్లెరూరల్, నవంబర్28, ప్రభాతవార్త:** బనగానపల్లె పట్టణంలోని స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాల నందు గురువారం సైబర్ క్రైమ్ పట్ల అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సదస్సులో బనగానపల్లె ఎస్ఐ దుగ్గిరెడ్డి మాట్లాడుతూ స్మార్ట్ ఫోన్లు ఉన్న ప్రతిఒక్కరు గమనించాల్సిన విషయం మనల్ని ఎవరో ఒకరు సైబర్ నేరగాళ్లు మన ధనంతోను, మానంతోను మనల్ని ప్రలోభపెట్టి లోబర్చుకుని ఆత్మహత్యలు చేసుకునేస్థితికి చేరుకుని వారి చేతిలో బలైపోతున్నారన్నారు. ముఖ్యంగా స్త్రీలకు సంబంధించి అసభ్యకరమైన ఫోటోలను, వీడియోలను మార్ఫింగ్ చేసి వారిని లోబర్చుకొని లైంగిక దాడులకు పాల్పడుతున్నరన్నారు. కావునా ప్రతిఒక్కరు అప్రమత్తంగా ఉండాలని అలాంటి వారి చేతిలో అమాయకంగా మోసపోకూడదని తెలియజేశారు. అనంతరం కళాశాల ప్రిన్సిపాల్ లలిత మాట్లాడుతూ బాగా చదువుకున్న విద్యార్థులే డబ్బు సంపాదనలో పడి అడ్డగోలుగా సైబర్ నేరాలకు పాల్పడుతున్నరన్నారు. కావునా ప్రతిఒక్కరు మనకు వచ్చే ఫ్రాడ్ కాల్స్ పట్ల అప్రమత్తంగా ఉండి వాటిని అధిగమించాలని సూచించారు. అలాగే అధ్యాపకుడు సూర్యనారాయణరెడ్డి మాట్లాడుతూ ఎస్ఐ తెలిపిన సూచనలను ప్రతిఒక్కరు జాగ్రత్తగా అవగతం చేసుకుని సైబర్ నేరాల నుండి తమను తాము రక్షించుకోవాలన్నారు. అలాగే విద్యార్థులు స్పందిస్తూ మేం ఇటువంటి విషయాల్లో ఎప్పుడు జాగ్రత్తగా ఉంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు మహమ్మద్ గౌస్, రామకృష్ణ, నీతమ్మ, కౌసల్యదేవి, నాగరాజారెడ్డి, రామన్న, విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.

## వెల్ఫేర్ అసిస్టెంట్ల సమస్యలు పరిష్కరించాలి

**కల్లుదేవకుంట(మంత్రాలయం),నవంబర్ 28,ప్రభాతవార్త:** సచివాలయ వ్యవస్థలో వెల్ఫేర్ అసిస్టెంట్లు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించాలని మండలంలోని వెల్ఫేర్ అసిస్టెంట్లు సబ్కలెక్టర్ మౌర్య భరద్వాజ్ను కోరారు.గురువారం మండల పరిధిలోని కల్లుదేవకుంట గ్రామ పర్యటనకు వచ్చిన సబ్కలెక్టర్కు వెల్ఫేర్ అసిస్టెంట్లు తమ సమస్యలు పరిష్కరించాలని వినతిపత్రం సమర్పించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ వెల్ఫేర్ అసిస్టెంట్ల ప్రమోషన్ ఛానల్ మరియు సర్వీస్ తదితర సమస్యలను పరిష్కరించాలని కోరారు.ఉన్నతాధికారుల దృష్టికి మీ సమస్యలను తీసుకెళ్ళి పరిష్కారానికి కృషి చేస్తానని సబ్కలెక్టర్ హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో తహశిల్దార్ సల్కాపురం రవి వెల్ఫేర్ అసిస్టెంట్లు వరప్రసాద్,వెంకటేష్,లక్ష్మణ్యాదవ్,ప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.

## రైతులు రసాయనిక ఎరువుల వాడకం తగ్గించాలి

**-జిల్లా వ్యవసాయ అధికారి మురళీకృష్ణ**

**బండిఆత్మకూరు, నవంబర్ 28, ప్రభాతవార్త:** రైతులు పండించే పంటలకు రసాయనిక ఎరువులు వాడకం తగ్గించాలని నంద్యాల జిల్లా వ్యవసాయ అధికారి మురళీ కృష్ణ అన్నారు. గురువారం మండలంలోని బండిఆత్మకూరులో పంట పొలాలను సందర్శించారు. అనంతరం రైతులతో మాట్లాడుతూ రసాయనిక ఎరువుల వాడకం తగ్గించి నికర ఆదాయం పెంచుకోవాలని పురుగుల మందులు వాడకం తగ్గించాలని సూచించారు. వర్షసూచనలు ఉన్నాయని రైతులు వరికోతలు వాయిదా వేసుకోని తగు జాగ్రత్తలు పాటించాలన్నారు. అనంతరం వ్యవసాయ సిబ్బందితో స్టాఫ్ రివ్యూ మీటింగ్ జరిపారు. ఈకార్యక్రమంలో ఏవో స్వాతి, టిడిపి నాయకులు మురళీదర్రెడ్డి, మండలంలోని అన్ని గ్రామాల అగ్రికల్చర్ అసిస్టెంట్లు రైతులు పాల్గొన్నారు.

## బిసిల సంక్షేమం కోసం ప్రభుత్వాలు పనిచేయాలి

**వెలుగోడు, నవంబర్ 28, ప్రభాతవార్త:** రాష్ట్రంలో బిసిలందరి సంక్షేమం కోసం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పనిచేయాలని జాతీయ బిసి సంక్షేమ రాష్ట్ర కార్యదర్శి రఘురాముడు యాదవ్ పేర్కొన్నారు.మహాత్మా జ్యోతిరావు పూలే 134వ వర్ధంతి సందర్భంగా వెలుగోడు పట్టణంలోని వేంపెంట సర్కిల్లో గల జ్యోతిరావు పూలే విగ్రహానికి పూలమాలలు వేసి నివాళ్లు అర్పించారు. జ్యోతిరావు పూలే బాలికల విద్యకోసం సమ సమాజ స్థాపన కోసం, అంటరాని తనం నిర్మూలన కోసం కృషిచేశారని కొనియాడారు. ఈసందర్బంగా మాజీ సర్పంచ్ అబ్దుల్ సలాం మాట్లాడుతూ తెలుగుదేశం ప్రభుత్వం బీసీ సంక్షేమం కోసం ప్రత్యేక రక్షణచట్టం ఏర్పాటుకు కృషిచేస్తుందని, బీసీలకు 33 శాతం రిజర్వేషన్ స్థానిక సంస్థల్లో కల్పించుటకు కృషిచేస్తుందని కొనియాడారు. బీసీలకు చట్టసభల్లో జనాభా దామాషా ప్రకారం 50 శాతం రిజర్వేషన్ కల్పించాలని జిల్లా కేంద్రాల్లో, నియోజకవర్గ కేంద్రాల్లో బీసీ భవన్లు ఏర్పాటు చేయాలని, ప్రైవేట్ రంగంలో బీసీలకు ప్రత్యేక రిజర్వేషన్లు కల్పించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో బిసి నాయకులు, టిడిపి నాయకులు అంకన్న, నాగన్న, భాస్కర్ గౌడ్, రాందాసు, రాందాసు, రాజ లింగమయ్య యాదవ్, గంగాధర్ గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

## చెరిగిపోని జ్ఞాపకంగా మిగలాలి..

**:-పాఠాలు నేర్పిన పాఠశాలకు రుణం తీర్చుకోవాలి..**

**కోసిగి, నవంబరు 28, ప్రభాతవార్త :** బాల్యంలో చదివిన బడి రుణం తీర్చుకోలేదని, ఎక్కడున్నా బడికి, గ్రామానికి చేసిన సాయం చెరిగిపోని జ్ఞాపకంగా మిగిలాలని, రాయలసీమరేంజ్ మాజీ ఐజీ మహ్మద్ ఇక్బాల్ పేర్కొన్నారు..గురువారం కోసిగిలోని పలు ప్రాంతాల్లో ఆయన పర్యటించి పలు సమస్యలపై ఆరా తీసారు..ఈ సందర్భంగా తాను బాల్యంలో చదివిన బాలుర ఉన్నత పాఠశాలలో హైస్కూల్ హెచ్ఎం. ఖలీల్ అహ్మద్ అధ్యక్షతన కార్యక్రమం ఏర్పాటుచేసారు..పాఠశాలలో చదువుతూ రాష్ట్ర స్థాయికి వెళ్లిన క్రీడాకారులకు కిట్లను పంపిణీ చేసారు.. అనంతరం విద్యార్థుల సమావేశంలో మహ్మద్ఇక్బాల్ మాట్లాడుతూ తాను ఇదే పాఠశాలలో పదో తరగతి వరకు చదివినట్లు బాల్యాంను గుర్తు చేసుకున్నారు.. బాల్యంలో ఎంత అల్లరిచేసినా చదువుపట్ల ఎంతో శ్రద్ధతో చదివి పై స్థానాలకు వెళ్లినట్లు తెలిపారు..అంతేకాక అప్పట్లో తమకు సెల్ఫోన్ లేకపోవడం చదువుకుఅంతరాయం కలగలేదన్నారు.. ప్రస్తుతం ప్రతి విద్యార్థి చేతిలో సెల్ ఉండడంతో చదువు పట్ల శ్రద్ధ కనపరచడం లేదనాన్నరు.. సెల్ఫోన్లనుపక్కకు పెట్టితేనే చక్కగా చదువుకుంటారని తెలిపారు..ఇక ఐజీగా ఎంత ఎత్తుకు ఎదిగినా బాల్యంలో నేర్చుకున్న పాఠాలు, స్నేహితుల కబుర్లుఎప్పటికి మరిచిపోరాదని, పాఠాలు నేర్పిన పాఠశాలకు ఎంత ఇచ్చినా రుణం తీర్చుకోలేమని తెలిపారు..ప్రతి విద్యార్థి అంకితభావంతో చదివిఉన్నత స్థానాలను పొందాలన్నారు..పాఠశాలలో నెలకున్న సమస్యలను పరిష్కారించుకునేందుకు ఎవరో చేస్తారని ఎదురు చూడరాదని, ప్రతిఒక్కరు చేయిచేయి కలిపి సమస్యలను పరిష్కారించుకోవాలని సూచించారు.. అనంతరం పాఠశాలలో విద్యార్థులకు క్రీడలలో ఆసక్తి కనపరిచిక్రీడాకారులుగా తీర్చిదిద్దుతున్న మాజీ క్రీడాకారుడు గంగప్పను మాజీ ఐజీ ఇక్బాల్తో పాటు పాఠశాల సిబ్బంది ఘనంగా సన్మానించారు.. ఈకార్యక్రమంలో పాఠశాల యాజమాన్య కమిటీ చైర్మన్ ఇక్బాల్ బాల్య మిత్రులు రామకృష్ణ, గట్టు ఈరన్న, ఇల్లూరి ఆదినారాయణశెట్టి, డీసీ నారాయణ, హాజీ ఉస్మాన్, మదర్ థెరిస్సా యూత్ నిర్వహకులు నజీర్, జిలాని, ఎంపిటీసీ రాజు, సోఫీరజాక్, నూర్,తదితరులు పాల్గొన్నారు..

## ఘనంగా జ్యోతిరావ్ పూలే వర్ధంతి

**హోళగుంద, నవంబర్28, ప్రభాతవార్త:** మండల పరిధిలోని ఎల్లార్తి గ్రామంలో మహాత్మా జ్యోతిరావ్ పూలే 134వ వర్ధంతి సందర్భంగా ఎమ్మెల్యే విరూపాక్షి ఆయన చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే విరూపాక్షి మాట్లాడుతూ దేశంలో వెనుకబడిన వర్గాల కోసం, మహిళల చదువు కోసం భార్య సావిత్రి బాయి పూలే చదువు చెప్పి మహిళలందరిని చైతన్యం చేయాలని ఆయన ఆశయమన్నారు. ఆ ఆశయంతోనే ఈ రోజు మహిళలందరు అన్ని రంగాల్లో ముందున్నారని ఆయన తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎస్.కె.గిరి, రాజా, వెంకటేష్, మహాదేవ, శివసాయి, మృత్యుంజయ, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

## ఓంకారేశ్వరుని దర్శించుకున్న బుడ్డా దంపతులు

**బండిఆత్మకూరు, నవంబర్ 28, ప్రభాతవార్త:** నల్లమలలోని అభయారణ్యంలో వెలసిన శ్రీగంగా ఉమ సమేత శ్రీఓంకారసిద్దేశ్వరస్వామి అమ్మవార్లను శ్రీశైలం నియోజకవర్గ ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్రెడ్డి దంపతులు దర్శించుకున్నారు. ఆలయ అధికారులు గురువారం స్వామివారి దర్శనార్థం ఓంకారక్షేత్రానికి విచ్చేసిన ఎమ్మెల్యే బుడ్డా దంపతులకు ఆలయ అధికారులు పూర్ణకుంభంతో ఘనంగా స్వాగతం పలికారు. ఆలయ అర్చకులు బుడ్డా దంపతులతో పంచామృతాభిషేకం, కుంకుమార్చన చేయించారు. అనంతరం శేషవస్త్రాలతో సత్కరించి తీర్థప్రసాదాలు అందించారు. ఈకార్యక్రమంలో ఈఓ నాగప్రసాద్, అర్చకులు, టిడిపి నాయకులు చెన్నారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ఎంపీ బైరెడ్డి శబరిని ఆహ్వానించకపోవడం బాధకరం

**పాములపాడు, నవంబర్ 28, ప్రభాతవార్త:** మండల కేంద్రమైన పాములపాడు ఎస్సీ కాలనీలో ఈనెల 27న జరిగిన అంగన్వాడి కేంద్ర నూతన భవన ప్రారంభోత్సవ కార్యక్రమానికి నంద్యాల ఎంపీ బైరెడ్డి శబరిని ఆహ్వానించకపోవడం బాధకరమని టిడిపి మండల నాయకులు కురువ ఎల్లయ్య, జిఎం రవి, వీరారెడ్డి, బాలస్వామిలు అన్నారు. గురువారం పాములపాడులో ఏర్పాటుచేసిన విలేఖరుల సమావేశంలో వారు మాట్లాడుతూ టిడిపి గెలుపుకోసం పనిచేయని వారికి పార్టీ కండువా వేసుకోని వారికి పార్టీలు మారేవారికి అధిక ప్రాధాన్యత ఇస్తున్నారని ఆరోపించారు. కార్యక్రమానికి నంద్యాల ఎంపీ బైరెడ్డి శబరిని ఆహ్వానించకపోవడం మండల టిడిపి నాయకులకు, కార్యకర్తలకు అవమానకరంగా ఉందని తెలిపారు. తెలుగుదేశం పార్టీ పుట్టినప్పటి నుండి పార్టీకి సేవ చేసేవారికి ప్రాధాన్యత ఇవ్వకుండా పైరవీలుచేసేవారికి ప్రాధాన్యత ఇస్తున్నారని అవేదన వ్యక్తం చేశారు. అంతేకాకుండా శిలాఫలకంలో ఎంపీడిఓ పేరు లేకపోవడం అవమానకరంగా ఉందని ఆరోపించారు. ఈసమావేశంలో ఆ పార్టీ నాయకులు వెంకటస్వామి, నాగరాజు, వెంకటేశ్వర్లు, శివలు పాల్గొన్నారు.

## ఘనంగా జ్యోతిరావు పూలే 134 వర్ధంతి వేడుకలు

**గోనెగండ్ల నవంబరు 28 ప్రభాతవార్త**

మండల కేంద్రమైన గోనెగండ్లలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల,మోడల్ స్కూల్ నందు మహాత్మ జ్యోతిరావు పూలే 134 వర్ధంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు.గురువారం యుటీఎఫ్,ఎస్ఎఫ్ఐ సంఘం నాయకులు నరసింహులు,మండల అధ్యక్ష కార్యదర్శులు పవన్,రంగస్వామి,రియాజ్లు జ్యోతిరావు పూలే విగ్రహంకు పూలమాల వేసి ఘనంగా నివాళి అర్పించారు.ఆయన సంఘసంస్కర్తగా దేశానికి చేసిన సేవలను వారు ఈసందర్భంగా గుర్తు చేశారు.బాలికల విద్య కోసం ఆయన ఎంతో కృషి చేశాడని వారు అన్నారు.వెనకబడిన కులాల అభివృద్ధికి ఆయన ఎంతో పాటు పడ్డారని వివరించారు.ఈ కార్యక్రమంలో ఓంకార్,శ్రీను,ఉపాధ్యాయులు,విద్యార్థులు పాల్గొన్నారు.

## నేడు బొమ్మిరెడ్డిపల్లిలో లక్షదీపోత్సవం

**- ఈనెల 29న భీమలింగేశ్వరస్వామి ఆలయంలో స్వామి వారి కళ్యాణ మహోత్సవం..**

**వెల్దుర్తి,నవంబర్28,ప్రభాతవార్త :** వెల్దుర్తి మండలం బొమ్మిరెడ్డిపల్లిలోని భీమలింగేశ్వరస్వామి ఆలయంలో ఆలయ కమిటీ అధ్యక్షులు పి.లక్ష్మిరెడ్డి దంపతుల ఆధ్వర్యంలో వేదపండితుల మంత్రోచ్చరణలతో ఈనెల29న శుక్రవారం స్వామి వారి కళ్యాణం నిర్వహిస్తున్నారు.ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ వేకువ జామున గణపతి పూజ నుంచి కార్యక్రమాలు ప్రారంభమవుతాయన్నారు. మధ్యాహ్నం కార్తీకవనభోజనాలు ఏర్పాటుచేశామన్నారు. సాయంకాలం లక్షదీపోత్సవం నిర్వహిస్తున్నామన్నారు. రాత్రి జ్యోతిర్లింగాల పడిపూజ,భజన కార్యక్రమాలు ఉంటాయన్నారు.ఈ మహాపుణ్య కార్యక్రమానికి భక్తులు ఎక్కువ సంఖ్యలో హాజరై స్వామివారి ఆశీర్వాదాలు పొందాలని ఆయన కోరారు.

# హాస్టల్‌కు అందని.. డైట్ చార్జీలు

- అప్పులు చేసి నెట్టుకొస్తున్న వార్డెన్లు
- కాస్మొటిక్ చార్జీలది అదే తీరు
- భోజనాల తయారీలో లోపిస్తున్న నాణ్యత
- గత్యంతరంలేక తింటున్న విద్యార్థులు
- దాటవేత ధోరణి అవలంభిస్తున్న అధికారులు





**ఆలూరు రూరల్, నవంబర్28, ప్రభాతవార్త:** ఆలూరులో సంక్షేమ వసతి గృహాలు నిర్వహణకు చెల్లించాల్సి న బిల్లులకు ఆరు నెలలుగా దిక్కుమొక్కు లేకుండా పోయాయి. ఫలితంగా సంక్షేమ అధికారులు అప్పులు చేసి హాస్టల్‌ను నిర్వహించాల్సి న దుస్థితి నెలకొనడంతో భోజనాల తయారీలో నాణ్యత ప్రమాణాలు లోపిస్తున్నయన్నా ఆరోపణలు బలంగా వినిపిస్తున్నాయి. కఠిన పేదరికంలో మగ్గుతున్న పేద విద్యార్థులను అక్కున చేర్చుకునే కార్పొరేట్ కళాశాలల స్థాయికి ధీటుగా విద్యాబోధన అందించాలన్న లక్ష్యంతో శ్రీకారం చుట్టిన సంక్షేమ వసతి గృహాల నిర్వహణకు ఆరు నెలలుగా హాస్టల్ నిర్వహణ బిల్లులు అడ్రస్ లేకుండా పోయాయి. ప్రభుత్వం ఒక వైపు మారుమూల గ్రామీణ ప్రాంతాల్లోని పేద విద్యార్థులకు నాణ్యమైన వంటకాలు అందించాలనే బృహత్తర లక్ష్యంతో ఇటీవలే కాస్మొటిక్ చార్జీల పెంపునకు శ్రీకారం చుట్టింది. ఆశయం ఎంత మంచిదైనప్పటికి క్షేత్రస్థాయిలో మాత్రం నెలల తరబడి వేచి ఉండాల్సి వస్తుంది. ఆలూరులోని సంక్షేమ వసతి గృహాలకు కాస్మొటిక్, డైట్ చార్జీలు నిలిచిపోయి ఆరు నెలలు గడుస్తుంది. అయితే ఆలూరులో ఒకటి ఎస్టీ హాస్టల్, ఒకటి బీసీ హాస్టల్, ఒకటి ఎస్సీ బాలికల హాస్టల్, ఎస్టీ బాలికల, ఎస్టీ బాలుర హాస్టళ్ల ఉండగా దీనికి ఆరు నెలల నుండి ఎలాంటి డైట్ చార్జీలు ఇవ్వకపోవడంతో వార్డెన్లు అప్పులు తెచ్చుకుని వాటిని కట్టలేక విద్యార్థులకు నాణ్యమైన ఆహారం అందించలేక చాలా ఇబ్బందులకు గురవుతున్నారు. ఈసారి బడ్జెట్‌లో అయినా డైట్ చార్జీలు విడుదలచేసి పిల్లలకు సరిపడేంత చార్జీలు ఇవ్వాలని వార్డెన్లు కోరుతున్నారు. అయితే 3వ తరగతి నుండి 4వ తరగతి వరకు ఒక విద్యార్థికి రూ.1050లు, 5వ తరగతి నుండి 10వ తరగతి వరకు ఒక విద్యార్థికి రూ.1400ల చొప్పున విద్యార్థులకు అందిస్తోంది. కాని ఇవి విద్యార్థులకు ఏమి సరిపోవని వీటితో విద్యార్థులకు నాణ్యమైన భోజనం ఎలా అందించాలో అర్థంకావడంలేదని వార్డెన్లు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. దశాబ్దాల తరబడి ప్రభుత్వం ఈ డైట్ చార్జీలు అమలు చేస్తుండడంతో విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించలేకపోతున్నారని కొంత మంది విద్యార్థుల తల్లిదండ్రులు ఆరోపిస్తున్నారు. అంతేకాకుండా విద్యాశాఖ ఎంతో ప్రతిష్ఠాత్మకంగా విద్యార్థులకు ఎలాంటి కష్టం రాకుండా చూడాలని సంబంధిత మంత్రి నారా లోకేష్ సంబంధిత అధికారులకు చాలాసార్లు హెచ్చరిస్తు వస్తున్నారని కాని అది మాటల వరకే సరిపోయిందని ఇప్పటి వరకు అది నోచుకోకపోవడం బాధాకరంగా ఉందని విద్యార్థుల తల్లిదండ్రులు ఆందోళన చెందుతున్నారు. అయితే ఇప్పటికైనా నిలిచిపోయిన కాస్మొటిక్, డైట్ చార్జీల బిల్లులను సంబంధిత అధికారులు చొరవ తీసుకుని విడుదల చేయాలని కొంత మంది విద్యార్థుల తల్లిదండ్రులు కోరుతున్నారు. ఇప్పటికైనా పేద విద్యార్థులకు కడుపు నిండేలా నాణ్యమైన భోజనాలు అందించేందుకు ఏ మేరకు అధికారులు చొరవ చూపుతారో వేచి చూడాలి.

## గుండెపోటుతో భజన కళాకారుడు మృతి

**కొలిమిగుండ్ల, నవంబర్28, ప్రభాతవార్త:** కొలిమిగుండ్ల మండల కేంద్రంలో లలిత సుందరేశ్వరస్వామి దేవాలయం భజన సంఘం భజన కళాకారుడు పేరం రామ బయ్యపురెడ్డి(52) గుండెపోటుతో గురువారం ఉదయం మృతి చెందినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. రామ బయ్యపురెడ్డి రాష్ట్రస్థాయి భజన పోటీల్లో పాల్గొంటూ ఎన్నో బహుమతులు సాధించడంతోపాటు గాయకుడిగా భజన సంఘానికి తన వంతుగా కృషి చేశారు. ఆయన మృతి భజన సంఘానికి తీరనిలోటని శివాలయం అర్చకులు ఆలూరు నరసింహ ప్రసాద్ తెలియజేశారు.

## అందరి సహకారంతో అభివృద్ధి చేస్తాం

**-సర ్పంచ్‌లకు అధికారులు సహకరించాలి : ఎంపీపీ**

**చాగలమర్రి, నవంబర్ 28, ప్రభాతవార్త:** అందరి సహకారంతో మండలాన్ని అభివృద్ధి చేస్తామని అధికారులు అభివృద్ధి జరగాలంటే సర్పంచ్‌లకు సహకరించాలని మండల పరిషత్ అధ్యక్షుడు వీరభద్రుడు కోరారు. స్థానిక మండల పరిషత్ సమావేశ భవనంలో ఎంపీడిఓ రాజేంద్రప్రసాద్ ఆధ్వర్యంలో ఎంపీపీ వీరభద్రుడు అధ్యక్షతన గురువారం మండల సర్వసభ్య సమావేశం నిర్వహించారు. ముందుగా మహాత్మా జో ్యతిరావు పూలే వర్ధంతి సందర ్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళ్లు అర్పించారు. అనంతరం వివిధ శాఖల అధికారులు వారి శాఖల పురోగతిని వివరించారు. తహశీల్దార్ రవికుమార్‌కు డివనిపెంట సర్పంచ్ బాలీశ్వర్‌రెడ్డి, పెద్ద బోదనం ఎంపిటిసి సభ్యులు నరసింహులు పొలాలకు వెళ్లె రస్తాల్లో వెల్లకుండా కొందరు అడ్డగిస్తున్నారని రస్తా విషయం మాట్లాడితే తమమీదనే కేసులు పెడతామని తహశీల్దార్ బెదిరించారని సభలో కొంత వాగ్వివాదం చోటుచేసుకుంది. తహశీల్దార్ మాట్లాడుతూ అనుభవం ఉన్న రస్తాలను, పూర్వ నుండి వెళ్లె రస్తాను అడ్డగించకుండా యధావిధిగా రస్తా వెంట వెళ్లాలని జిల్లా ఉన్నతాధికారులు అదేశాలు ఇవ్వడం జరిగిందని సూచించారు అనంతరం ఎంపీపీ మాట్లాడుతూ గ్రామాల్లో నీటి సమస్య, పారిశుద్ద్య సమస్య లేకుండా చూడాలన్నారు. సచివాలయాల వ్యవస్థ దారితప్పిందని సిబ్బంది సమయపాలన పాటించడం లేదని, ఈవ్యవస్థను దారిలో పెట్టాలని అధికారులకు సూచించారు. ఈ కార్య క్రమంలో జడ్పిటీసీ లక్ష్మీదేవి, మండల ఉపాధ్యక్షులు ముల్లా మహామ్మద్ రఫీ, పిట్టి ఆశీర్వాదమ్మ, మండల వైద్యాధికారి అంజలి, సిడిపిఓ తెజేశ్వని, ఉద్యాన అధికారి శ్రీదర్, ఏఈలు కొండారెడ్డి, జగ్గయ్య, సాజహాన్, నరసింహారావు, పశువైద్యాధికారి సాయిబాబా, ఏపీఓ నిర్మల, ఎంపిటిసిలు, సర్పంచ్‌లు, వివిధశాఖల అధికారులు పాల్గొన్నారు.

## బాల్య వివాహాలకు వ్యతిరేకంగా అంగన్‌వాడీల ప్రతిజ్ఞ

**ఆళ్లగడ్డ, నవంబర్ 28, ప్రభాతవార్త:** బాల్యవివాహాలు ఒక అసాంఘీక దూరచారమని బాల్యవివాహరహిత రాష్ట్ర సాకారం కోసం మా వంతు కృషిచేస్తామని ఐసిడిఎస్ ఆళ్లగడ్డ ప్రాజెక్టు పరిధిలోని అంగన్‌వాడీ సూపర్‌వైజర్లు అంగన్‌వాడీ కార్యకర్తలు గురువారం సిడిపిఓ కార్యాలయం వద్ద ప్రతిజ్ఞ చేశారు. ఈసందర ్భంగా సిడిపిఓ తెజేశ్వరి, సూపర్‌వైజర్ పార్వతి లక్ష్మీదేవిలు మాట్లాడుతూ బాల్యవివాహాలు నేరమని విద్య, ఆరోగ్యం, అభివృద్ధికి నిరోధకాలు అవుతాయన్నారు. బాలల విద్య భద్రత కోసం మనందరి గళం వినిపిస్తు బాల్య వివాహరహిత ఏపీ సాకారానికి మద్దతుగా నిలుద్దామని వారు తెలిపారు. ఈకార్యక్రమంలో అంగన్‌వాడి కార్యకర్తలు పాల్గొన్నారు.

## మహాత్మాజ్యోతిరావు పూలేకు ఘన నివాళి



**కర్నూలు హాస్పిటల్, నవంబర్ 28, ప్రభాతవార్త:** జిల్లా తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో మహాత్మాజ్యోతిరావు పూలే వర ్ధంతిని జిల్లా అధ ్యక్షులు పి తిక్కారెడ్డి అదేశాల మేరకు ఘనంగా నివాళి అర్పించారు. ఈసందర్భంగా నాయి బ్రహ్మణ వెల్ఫేర్ అండ్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ డైరెక్టర్ పాలకవీటి విజయకుమార్, టిడిపి పార్టీ జిల్లా విభాగం అధ్యక్షుడు సత్రం రామకృష్ణుడులు పాల్గొనగా ముఖ్య అతిథులుగా కుడా చైర్మన్ సోమిశెట్టి వెంకటేశ్వర్లు, టిడిపి జిల్లా ప్రధాన కార్యదర్శి అకేపోగు ప్రభాకర్, రాష్ట్ర ఎస్సీకార్పొరేషన్ డైరెక్టర్ ధరూర్ జేమ్స్, కురవ కార్పొరేషన్ రాష్ట్ర డైరెక్టర్ వెంకటరాముడు, పట్టణ టిడిపి అధ్యక్షులు నాగరాజు, సోమిశెట్టి నవీన్, బేతం కృష్ణుడు,మహేష్, తిరుపాల్ బాబు, రెడ్డిపోగు బజారి, రామకృష్ణ, జలీల్ షేక్షావలి, రాజశేఖర్, చలపతి, పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొని పూలేకు ఘనంగా నివాళ్లు అరి ్పంచారు.

## పూలే ఆశయాలు చిరస్మరణీయం

**పాములపాడు, నవంబర్ 28, ప్రభాతవార్త:** మహాత్మాజ్యోతిరావు పూలే ఆశయాలు చిరస్మరణీయమని జాతీయ బిసి సంఘం రాష్ట్ర నాయకులు ఆర్ఎస్ఆర్ గోపాల్ అన్నారు. గురువారం మండల కేంద్రమైన పాములపాడులో మహాత్మాజ్యోతిరావు పూలే 135వ వర్ధంతి సందర్భంగా ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి నివాళ్లు అర్పించారు. ఈసందర్భంగా ఆర్ఎస్ఆర్ గోపాల్ మాట్లాడుతూ సమాజంలో పురుషులకు సమానంగా మహిళలకు కూడ అవకాశాలు కల్పించాలని మహిళల కోసం ప్రతే ్యక పాఠశాలలు ప్రారంభించారని తెలిపారు. బడుగు బలహీనవర్గాల ఆశాజ్యోతి మహాత్మజ్యోతిరావు పూలే అని పేర్కొన్నారు. అనాధ మహిళలకు, బాలలకు, వితంతువులకు శరణాలయాలు స్థాపించారన్నారు. పూలే దంపతులు బడుగు బలహీనవర్గాల విజ్ఞాన వికాసాలకు సత ్యశోదక్ సమాజ్ వంటి సంస్థలను ప్రారంభించారని వివరించారు. పూలేను బాబా సాహెబ్ అంబేద్కర్ ఆదర్శ గురువుగా గౌరవించేవారని గుర్తుచేశారు. నేటి యువత పూలే అడుగుజాడల్లో నడవాలని సూచించారు. ఈకార్యక్రమంలో ప్రజా సంఘాల నాయకులు రాయపాటి మురళిమోహన్, శంకర్ గౌడ్, సురేష్, కృష్ణమోహన్, సబ్ డివిజనల్ ఎస్సీ, ఎస్టీ, విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ సభ ్యలు షర్పుబుద్దిన్ అలి, జాన్‌బాబు, వేణు తదితరులు పాల్గొన్నారు.

## మాలల సింహాగర్జన సభను జయప్రదం చేయండి

**ఆళ్లగడ్డ, నవంబర్ 28, ప్రభాతవార్త:**

డిసెంబర్ 1న హైదరాబాద్ జింకాన గ్రౌండ్‌లో జరిగే మాలల సింహాగర్జన సభకు లక్షలాది మంది తరలివచ్చి విజయవంతం చేయాలని ఎస్సీవర్గీకరణ వ్యతిరేక పోరాట సమితి నాయకులు పిలుపునిచ్చారు. గురువారం ఆళ్లగడ్డ నియోజకవర్గ అధ్యక్షులు దశిమి ప్రసాద్ ఆధ్వర్యంలో ఆర్ అండ్ బి గెస్ట్‌హౌస్‌లో ఆళ్లగడ్డ నియోజకవర్గ ముఖ్య నాయకుల సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా దశిమి ప్రసాద్, సాత్రిరాజు, నెగల జానీ, ఎద్దుల దానియేలు, డా.వెస్లీ, జార్జీ, మరియదాసు, కొగిలా ప్రసాద్, గాలిపోతుల వెంకటేశ్వర్లు, ఎస్సీవర్గీకరణ వ్యతిరేక పోరాట సమితి నంద్యాల జిల్లా నాయకులు బెల్లం రాజకుమార్, కడియం సాంబశివుడులు మాట్లాడుతూ మాలమహానాడు గ్రూపుల వివాదాలు వదలి డిసెంబర్ 1న జరుగు మాలల సింహాగర్జన సభకు ఆళ్లగడ్డ నియోజకవర్గం నుండి వేలాదిగా తరలిరావాలన్నారు. నిద్రపోతున్న మాలజాతిని మేల్కొపే బాధ్యత మాలమహానాడు నాయకులపై ఉందన్నారు. అల్లూరి బాబు, బందెల చెన్నయ్య, తలారి చెన్నయ్య, తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే అదేశాలతో బ్రిడ్జి నిర్మాణానికి అంచనాలు

**చాగలమర్రి, నవంబర్ 28,ప్రభాతవార్త:** మండల కేంద్రమైన చాగలమర్రి నుండి జ్ఞానాపురం వెళ్లె రహదారిలో బుగ్గవంకపై ఉన్న వంతెన దెబ్బతినడంతో ఆ వంతెనను మండల పంచాయితీరాజ్ ఏఈ గురువారం పరిశీలించారు. వంతెన ఎప్పుడు కూలిపోతుందోని ఆ రహదారిలో రాకపోకలు సాగించేవారు ఆందోళన చెందుతున్నారన్న విషయాన్ని ఆళ్లగడ్డ ఎమ్మెల్యే భూమా అఖిల ప్రియ దృష్టికి టిడిపి నంద్యాల జిల్లా సో ్పక్ పర్సన్ చల్లా నాగరాజు యాదవ్ ఎమ్మెల్యే దష్టికి తీసుకెళ్లగా సానుకూలంగా స్పందించి ప్రజలకు ఇబ్బంది లేకుండా నూతన వంతెన నిర్మాణానికి అంచనాలు వేయాలని పంచాయితీరాజ్ అధికారికి అదేశించడంతో వెంటనే వారు కాజ్‌వేను పరిశీలించి అంచనాలు వేయడం జరిగింది. దెబ్బతిన్న వంతెన గుండా జ్ఞానాపురం, నారాయణపల్లి, పెద్దవంగలి, చిన్నవంగలి గ్రామాల ప్రజలే కాకుండా పొలాలకు వెళ్లె రైతులు అనేక మంది నిత్యం తిరుగుతుంటారన్నారు.

## పోస్టాపీస్ భవనానికి భూమి పూజ



**ప్యాపిలి నవంబరు28(ప్రభాతవార్త):** ప్యాపిలి సబ్ పోస్టాపీస్ భవన నిర్మాణానికి ఈనెల 30న డోన్ ఎమ్మెల్యే ్య కోట్ల సూర్యప్రకాశ్‌రెడ్డి భూమి పూజ నిర్వహిస్తారని డోన్ సబ్ పోస్టాపీసు ఇన్‌స్పెక్టరు చంద్రమౌళిరెడ్డి తెలిపారు. స్థానిక కార్యాలయంలో గురువారం ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ 130 సంవత్సరాల క్రితం నిర్మించిన పాత భవనం శిధిలావస్థకు చేరుకోవడంతో పడగొట్టి నూతన భవనాన్ని నిర్మిస్తున్నట్లు పేర్కొన్నారు. 40లక్షల రూపాయల నిధులతో భవనాన్ని నిర్మిస్తున్నామని వివరించారు. గత ఐదు దశాబ్దాల నుండి అద్దెభవనంలోనే పోస్టాపీసును నిర్వహిస్తున్నామని తెలిపారు. భూమి పూజకు పోస్టుమాస్టర్ వెన్నం ఉపేందర్, కర్నూలు విజయన్ హాజరవుతున్నారని, భూమి పూజ కార్యక్రమానికి ప్రజలు హాజరు కావాలని కోరారు.

## ఘనంగా జ్యోతిరావు పూలే వర్ధంతి

**చాగలమర్రి, నవంబర్ 28, ప్రభాతవార్త:** పట్టణంలోని మల్లెవేముల బస్టాండ్ సమీపంలో ఉన్న బిసి సంఘం కార్యాలయంలో మహాత్మజ్యోతిరావు పూలే వర్ధంతి వేడుకలను గురువారం ఘనంగా నిర్వహించారు. ఈసందర ్భంగా బిసి సంఘం అధ్యక్షులు లక్ష్మీనారాయణ గౌడ్ అధ్వర్యంలో పూలే చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళ్లు అర్పించారు. అణగారిన వర్గాల ఆశాజ్యోతి మహాత్మాజో ్యతిరావు పూలే అని అట్టడుగు వర్గాల కోసం నిరంతరం పోరాడి వ్యక్తి పూలే అన్నారు. ఈకార్యక్రమంలో బిసి సంఘం నాయకులు పీరయ్య, రామతీర్థం, చిన్నికృష్ణ, రమణ, సుబ్బరాయుడు, పుల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

## మా తమ్ముడిపై చర్యలు తీసుకోండి

**సూగూరు(మంత్రాలయం),నవంబర్ 28,ప్రభాతవార్త:** భూ విభాగాలలో మమ్ములను బెదిరిస్తున్న మా తమ్ముడిపై ప్రభుత్వ అధికారులు చర్యలు తీసుకోవాలని మండల పరిధిలోని సూగూరు గ్రామానికి చెందిన బుషప్ప,అగస్టిన్ అనేరైతులు గురువారం విలేకరులకు తెలిపారు. ఈ సందర్భంగా వారుమాట్లాడుతూ మా ఇద్దరితో పాటు మాకు నరసన్న,జీవన్న,సామేలు అనే అన్నదమ్ములు ఉన్నారన్నారు. ఇందులో జీవన్న,సామేలు మృతిచెందినట్లుతెలియజేశారు. మాకు 1971 సం.లో స.నం 120లో 4.5 ఎకరముల భూమిని ప్రభుత్వం అసైన్డ్ భూమిని పంపిణీ చేసిందన్నారు. అయితే నరసన్న అనే మాతమ్ముడు ప్రభుత్వ ఉద్యోగంచేసి రిటైర్డ్ అయ్యారన్నారు. గతంలోనే ఈ భూమిని అన్నదమ ్మలు అందరూ 0.70 ఎకరముల ప్రకారం పంచుకున్నట్లు పేర్కొన్నారు. ప్రస్తుతం ఈ భూమిని మేమే సాగుచేస్తున్నట్లు వెల్లడించారు. ఈ భూమిపై పాస్‌బుక్‌లు ఉన్నట్లు తెలియజేశారు. ప్రభుత్వ ఉద్యోగం చేసి రిటైర్డ్ అయిన మా తమ్ముడు ప్రస్తుతం ఈ భూమిలో నాకుకూడా భాగం వస్తుందంటూ మమ్మును ఇబ ్బందులు పెడుతున్నాడన్నారు. నెలకు సుమారు రూ.30 వేలు పెన ్షన్ తీసుకుంటూ కూడా నాకుభాగం కావాలంటూ మమ్మును బెదిరింపులకు పాల్పడుతున్నట్లు వెల్లడించారు. కావున మాపై దయవుంచి మా తమ్ముడు మాపొలం జోలికి రాకుండా అధికారులు చర్యలు తీసుకోవాలని కోరారు.

## పర్యవేక్షణాధికారులపై కఠిన చర్యలు : డిఈఓ



**కర్నూలు విద్య, నవంబర్ 28, ప్రభాతవార్త:** జిల్లా వ్యాప్తంగా ఎఫ్ఏ మార్కుల నమోదులో జాప్యం చేస్తున్నారని ఇప్పటి వరకు సరాసరి 24 శాతం అయిందని ఇలాగే కొనసాగితే పర్యవేక్షణాధికారులపై కఠిన చర్యలు తీసు కుంటామని జిల్లా విద్యాధికారి ఎస్ శ్యామ్యుల్ పాల్ హెచ్చరించారు. వెబ్ సమావేశంలో మండల విద్యాధికారులను ఉపాధ్యాయులను హెచ్చరించారు. జిల్లా వ్యాప్తంగా ప్రభుత్వ పాఠశాలలు 71శాతం, ప్రైవేట్ పాఠశాలలు 75 శాతం ఎయిడెడ్ పాఠశాలలు 65శాతం నమోదు చేశారని ప్రత్యేకంగా కర్నూలు, ఆదోని, కోసిగి మండలాలు వెనకబడ్డాయన్నారు. నేటితో వందశాతం పూర్తిఅవ్వాలన్నారు. లేనిచో ఎంఈఓలపై, ప్రధానోపాధ్యాయులపై క్రమశిక్షణా చర్యలు తీసుకుంటామన్నారు. ఇప్పటికే విద్యాశాఖ కమిషనర్, ఆర్జేడి కలెక్టర్‌తో పాటు పలుమార్లు వెబ్ సమావేశంలో హెచ్చరించినా చలనం లేదన్నారు. ముఖ్యంగా జిల్లాలో ఐదు నియోజకవర్గాల్లో విద్యార్థుల స్క్రీనింగ్ టెస్టులు 40 పాఠశాలల్లో చేయాల్సి ఉందని ఆది కూడ వెంటనే పూర్తిచేయాలన్నారు. విద్యాశాఖ అదేశాలను పట్టించుకోకుండా నిర్లక్ష్యం వహిస్తున్నారని ఇప్పటికే అపార్ 46000 జనరేట్‌చేయడానికి సిద్ధంగా ఉన్నాయని అప్లోడ్ ఎందుకు చేయడం లేదని ప్రశ్నించారు. పర్యవేక్షణాధికారుల పనితీరులో ప్రగతి కానరావడం లేదని ఇక ఇలాగే కొనసాగితే ఉపేక్షించేది లేదన్నారు. జడ్పిహెచ్ఎస్ జోరాపురం పాఠశాల సందర్శంచగా అక్కడ విద్యార్థులు పూలబోకేలు సిద్ ్ధం చేశారని అలా ప్రతి పాఠశాలలో పిల్లల సృజనాత్మకశక్తిపై దృష్టిసారించేలా ఉపాధ్యాయులు కృషిచేయాలి.

## తిరుమల తరహాల్లో శ్రీశైలం అబివృద్ధికి మాస్టరు ప్లాన్‌కు అవసరమయ్యో నివేదిక ఇవ్వండి-కలెక్టరు

**నంద్యాల, నవంబరు 28,ప్రభాతవార్తప్రతినిధి**

తిరుమల క్షేత్రము తరమాలోనే శ్రీశైలం మమాక్షేత్రాని కూడా అబివృద్ధి చేసేందుకు సమగ్ర వివరాలతో మాస్టరు ప్లాన్ సిద్ధం చేసి నివేదికలు ఇవ్వాలని జిల్లా కలెక్ట్టరు రాజకుమారి సంబందిత అదికారులను అదేశించారు. గురువారము కలెక్టరు చాంబర్‌లో శ్రీశైలం మమా క్షేత్ర అబివృద్ధిపై జేసి విష్ణుచరణ్‌తో కలిసి అదికారులతో సమీక్ష నిర్వమించారు. ఇందులోజిల్లా రెవెన్యు అదికారి రామునాయక్, శ్రీశైలం దేవాపస్థనము ఎగ్జిక్యూటివ్ అఫీసరు చంద్రశేఖర్‌అజాద్ అత్మకూరు డియఫ్ఓ సాయిబాబా ఎడి జయరాజు, తదితరులు పాల్గొన్నారు. ఈసందర్బముగా కలెక్టరు మాట్లాడుతూ ప్రభుత్వం పర్యాటకరంగ అబివృద్ధికి ప్రత్యేక ప్రనాళికలు రూపొందిస్తున్న నేపద్యములో శ్రీశైలం మమా క్షేత్రాన్ని తిరుమల స్థాయిలో అబివృద్ధి చేసేందుకుమాస్టరు ప్లాన్ రూపొందించి నివేదికలు పంపాలని గత సోమవారము ఉపముఖ్యమంత్రి అధ్యక్షతన దేవాదాయ పార్యటక అర్‌అండ్‌బి మంత్రుల కమిటి సమీవేషములో నిర్దేశించారన్నారు. ఈ మేరకు జిల్లాలో శ్రీశైలం మహా క్షేత్ర అబివృద్ధికి సంబందించి సమగ్ర కార్యాచరణ ప్రణాళికకు అవసరమయ్యే నివేదికలను శుక్రవారమొసాయంత్రంలోగా అంద చేయాలని దేవాదాయశాఖ ,అటవి, సర్వే అదికారులను కలెక్టరు అదేశించారు. రాబోయో రెండు సంవత్సరాలలో శ్రీశైలం క్షేత్రాన్నిఇ తిరుమల క్షేత్ర తరహాలో అబివృద్ధి చేసేందుకు రాష్ట్ర ముఖ్యమంత్రి ప్రత్యేక శ్రర్ద తీసుకుంటున్నారని సంబందిత అదికారులు సానుకూల దృర్పదముతో నివేదికలు తయారు చేసి ఇస్తే మాస్టరు ప్లాన్ రూపొందించి ప్రభుత్వానికి నివేదిస్తానని కలెక్టరు చెప్పారు. శ్రీశైలం క్షేత్ర అబివృద్ధికి గతంలోమంత్రుల కమిటి సూచించినఅంశాలు తయాకరు చేసిననివేదికలను కూడా అంద చేయాలన్నారు. సున్నిపెంట నుండి శ్రీశైలం వరకు 2.5కిలోమీటర్ల ఐకానిక్ బ్రిడ్ ్జ ఏర్పాటు ప్రతిపాదనలు రహదారి విస్తరన సంబందించిన పనులు కూడా మాస్టరుయ ప్లాన్ నివేదికలో పొందుపరుస్తామనికలెక్టరు తెలిపారు.

## ఆధార్ కేంద్రంలో అక్రమాలకు పాల్పడితే చర్యలు-ఎంపిడిఓ

**జూపాడుబంగ్లా, నవంబర్ 28, ప్రభాతవార్త**

మండల కేంద్రమైన జూపాడుబంగ్లాలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేసిన ఆధార్ కేంద్రాన్ని, మధ్యాహ్న భోజనాన్ని గురువారం ఎంపిడిఓ గోపిక ్రష్ణ తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జాతీయ నూతన విద్యా విభాగంలో భాగంగా భారత ప్రభుత్వం ఒకే దేశం, ఒకే విద్యార్థి గుర్తింపు కార్డు అపార్(అటోమెటెడ్ పర్మినెంట్ అకాడమీ అకౌంట్ రిజిస్ట్రీ) నమోదు చేపట్టిందన్నారు. విదా ్యర్థుల ఆధార్, పాఠశాల రికార్డుల్లో,జనన ధ్రువీకరణ పత్రాల్లో ఇంటిపేర్లు, పేర్లు , వయస్సు ఒకేలాగా ఉంటేనే అపార్ ఐడి నమోదవుతుందన్నారు. ఇదే అదనుగా ఆధార్ కేంద్రం నిర్వాహకులు విద్యార్థుల తల్లిదండ్రుల నుంచి అక్రమ వసూళ్లకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఎంపిడిఓ హెచ్చరించారు. సమస్యలను పరిష్కారం కోసంమే ఆధార్ కేంద్రాలను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. పాఠశాలలో విద్యార్థులకు అందించే మధ్యాహ్న భోజన పదజకంలో నాణ్యత లోపిస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు. ఫౌష్టిక విలువలతో ఉన్న భోజనాన్ని విద్యార్థులకు అందించాలన్నారు. మధ్యాహ్న భోజన పదజకం అమలులో నిర్లక్ష్యంగా వ్యవహరించినా కఠినచర్యలు తీసుకోవడం జరుగు

## సిసిరోడ్ల నిర్మాణ పనులు వేగవంతము చేయండి

**నంద్యాల, నవంబరు 28,ప్రబాతవార్తప్రతినిధి**

జిల్లాలో ప్రారంబించిన సిసిరోడ్ల నిర్మాణ పనుల పూర్తికి నాల్గు వారాలు మాత్రమేసమయంల ఉందని నాణ్యతా ప్రమాణాలు పాటించి మండలాల వారిగా కేటాయించిన లక్ష్యాన్ని పూర్తి చేయాలని జిల్లా కలెక్టరు రాజకుమారిఅదేశించారు. గురువారము కలెక్టరేట్‌ని ఎన్ఐసి వీడియో కాన్ఫరెన్సు హాలునుండి వీడియో కాన్ఫరెన్సు ద్వారా సిసిరోడ్ల నిర్మాన పనుల ప్రగతిపై ఇంజనీరింగు అదికారులతో సమీక్ష నిర్వహించారు. పంచాయతీరాజ్, ఈఈ నాగరాజు రఘురామిరెడ్డి డిఈ ఎఈలు తదితరులు పాల్గొన్నారు. ఈసందర్బముగా అమె మాట్లాడుతూ 1026 సిసి రోడ్ల నిర్మాణానికి గాను 255 రోడ్డు పూర్తి అయ్యాయని మిగిలిన 771 సిసిరోడల లోగ్యన్ని నాలుగు వారాలుగా విభజించుకునివారపు లోగ్యన్ని పూర్తి చేయాలని కలెక్టరు అదేశించారు. సిమెంటు ఇసుక అందుబాటులో ఉండి చేయడానాకి ఇబ్బంది ఏమిటని కలెక్టరు ఇంజనీరింగు అదికారులను ప్రశ్నించారు. పూర్తియిన రోడ్లను 21 రోజులకు తక్కువ గాకుండా క్యూరింగ్ చేయాలన్నారు నిర్దేశించిన రోడ్ల నిర్మాణాలను మరింత వేగవంతము చేసి గడువులోగా పూర్తి చేయాలని కలెక్టరు అదేశించారు.

## పట్టణంలో ఘనంగా మహాత్మ జ్యోతిరావు పూలే 134 వ వర్ధంతి వేడుకలు

**ఆత్మకూరు నవంబర్ 28 ప్రభాతవార్త :** మహాత్మ జ్యోతిరావు పూలే ఆశయాలను ప్రతి ఒక్కరు కొనసాగించే విధంగా ముందుకు రావాలని సీనియర్ ప్రముఖ వైద్యులు డాక్టర్ నాగన్న అన్నారు గురువారం పట్టణంలోని సంగమేశ్వరం సర్కిల్లో మహాత్మ జ్యోతిరావు పూలే 134 వ వర్ధంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు ముందుగా శ్రీశైలం నియోజకవర్గం బీసీ సంక్షేమ సంఘం సీనియర్ నాయకులు వెంకట స్వామి గౌడ్ ఆత్మకూరు మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ బాలస్వామి రఘు రాముడు యాదవ్ లు పూలే విగ్రహానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు ఈ సందర్భంగా ప్రముఖ వైద్యులు డాక్టర్ నాగన్న మాట్లాడుతూ... అంటరానితనం మహిళలకు అన్ని హక్కులు కల్పించిన ఘనత జ్యోతిరావు పూలేకు దక్కిందని అన్నారు జ్యోతిరావు పూలే ఆశయాలను ప్రతి ఒక్కరూ ఆచరించాల్సి న ఆవశ్యకత ఉందని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వాలు బి. సి ల కిచ్చిన హామీలు నెరవేర్చాలని డిమాండ్ చేసారు. ఈ కార్యక్రమం లో బి. సి నాయకులు , రామకృష్ణ,వీరన్న, తిమ్మయ్య, ఫారెస్టర్ వెంకటరమణ గౌడ్, పెద్ద నాగన్న, నారాయణ యాదవ్, లాయర్ నగేష్, తదితరులు పాల్గొన్నారు

## ఘనంగా అయ్యప్ప స్వామి అమ్మవారి గ్రామోత్సవం

**ఆళ్లగడ్డ, నవంబర్ 28, ప్రభాతవార్త:** ఆళ్లగడ్డలో అయ్యప్ప గురుస్వామి కీర్తిశేషులు గాజుల రామూర్తి గురు స్వామి కుటుంబ సభ్యుల సహకారంతో అయ్యప్పస్వామి అమ్మవార్ల గ్రామోత ్సవం ఘనంగా జరిగింది. ఈగ్రామోత ్సవంలో ఉత్తర శబరిమల అయ్యప్పస్వామి ఆలయ నిర్మాణ కమిటీ వారు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. గ్రామోత ్సవం శివాలయం మొదలుకొని నాలుగు రోడ్ల కూడలి మీదుగా రాంమూర్తి గురుస్వామి ఇంటి వరకు విజయవంతంగా సాగింది. భక్తులు భక్తి శ్రద్దలతో స్వామి వారి గ్రామోత ్సవంలో పాల్గొన్నారు.

## రోటరీక్లబ్ వైద్యశిబిరానికి విశేష స్పందన

**:- హర్షం వ్యక్తం చేసిన ఆర్టీసి కార్మికులు**

**ఆదోని,నవంబరు 28,ప్రభాతవార్త :** ఆదోని రోటరీక్లబ్ తుంగభద్ర జోన్-5ఆద్వర్యంలో చేపట్టిన ఉచిత గుండె,డయాబెటిస్ వ్యాధి శిబిరానికి విశేష స్పందన వచ్చిందని రోటరీక్లబ్ అధ్యక్షుడు సందీప్‌రెడ్డి,కార్యదర్శి డాక్టర్ సైఫుల్లాలు తెలిపారు. గురువారం స్థానిక ఆర్టీసి డిపోలో ఆర్టీసి డ్రైవర్,కండక్టర్లు,సిబ్బందికి ఉచితంగా వైద్య పరీక్షలు నిర్వహించారు. ఈ వైద్య పరీక్షల్లో ఆదోని పట్టణంలో సీనియర్ ఫిజీషియన్లు డాక్టర్ శ్రీనివాసులు,డాక్టర్ బాలాజీ,డాక్టర్ అవినాష్,డాక్టర్ రాఘవేంద్ర,డాక్టర్ గోవిందరాజులు,డాక్టర్ శాలి జమీల్,డాక్టర్ కౌశిక్ గుప్తా సోమిశెట్టి,డాక్టర్ సైఫుల్లాలు పాల్గొని వైద్య పరీక్షలు చేశారు. ఈ సందర్భంగా రోటరీక్లబ్ అధ్యక్ష,కార్యదర్శులు మాట్లాడుతూ సామాజిక సేవలో భాగంగా రోటరీక్లబ్ ఆద్వర్యంలో చేపట్టిన వైద్యశిబిరంలో 157మంది కార్మికులకు వైద్య పరీక్షలు నిర్వహించడం జరిగిందని తెలిపారు. వైద్య పరీక్షలో గుండెకు సంబంధించిన వైద్య పరీక్షలు,హిమోగ్లోబిన్,క్రియాటిన్,కొలెస్ట్రాల్,యూరిక్ యాసిడ్,కంటి పరీక్షలు,దంత వైద్య పరీక్షలు,థైరాయిడ్,షుగర్,ఈసిజి వైద్య పరీక్షలు నిర్వహించడం జరిగిందని తెలిపారు. అంతకుముందు ఆర్టీసి ఇంచార్జ్ డిపో మేనేజర్ అమర్‌నాథ్,అసిస్టెంట్ ఇంజనీర్ వేణుగోపాల్,కార్మిక సంఘం నాయకులు హరిబాబులు శిబిరాన్ని సందర్శించారు. రోటరీ క్లబ్ సభ్యులు ప్రశాంత్ గాంధీ,సునీల్‌రెడ్డి,జీవన్‌సింగ్, భరత్‌షా,రాజేష్ జైన్,ఇతేష్,వికాస్ జైన్,హుస్సే న్ భాష తదితరులు పాల్గొన్నారు.

## బాల్య వివాహాలు లేని జిల్లా కోసం కృషి చేద్దాం

**నంద్యాల హాస్పటల్,నవంబర్ 28,ప్రభాతవార్త:** కేంద్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా చేపట్టిన కార్యక్రమంలో భాగంగా బాల్య వివాహాలు లేని(బాల్య వివాహహా రహితే) జిల్లాగా చేసేందుకు కృషి చేద్దామని హెల్త్ ఎడ్యుకేషన్ అండ్ రూరల్ డెవలప్మెంట్ సొసైటీ అధ్యక్షులు పి.క్రిష్ణయ్య యాదవ్ పిలుపు నిచ్చారు. గురువారం సంస్థ కార్యాలయంలో జరిగిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతు జిల్లా కలెక్టర్ జి.రాజకుమారి గణియా ఆదేశాల మేరకు జిల్లా శిశు సంక్షేమశాఖ అధికారిణి లీలావతి, జిల్లా పంచాయితీ ఆఫీసర్ హాజీఉల్లా, లీగల్ సెల్ అథారిటి సర్వీస్ అధికారులు,ప్రభుత్వ బాలికల పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు పద్మావతి,రాష్ట్ర బాలల హక్కుల కమీషన్ మాజీ సభ్యురాలు రాజేశ్వరమ్మ,రాటా కళాకారుల బృందం సహాయ సహకారంతో బుధవారం నిర్వహించిన బాల్య వివాహ విముక్త భారత్ కార్యక్రమం విజయవంతం అయిందన్నారు. బాలికలకు 18 ఏళ్ళు తరువాత, బాలురకు 21 ఏళ్ళు నిండిన తరువాత తల్లిదండ్రులు వివాహాలు చేయాలన్నారు. తాము 50 గ్రామ పంచాయితీలలోని 1927 మంది ప్రజల సమూహంతో బాల్య వివాహ్ విముక్త భారతి కోసం కొవ్వత్తుల ప్రదర్శన చేసి ప్రజల్లో చైతన్యం తెచ్చామన్నారు. దేశ వ్యాప్తంగా నిర్వహిస్తున్న బాలలల హక్కుల పరిరక్షణ ఉద్యమంలో బాగస్వామ్య సంస్థగా పనిచేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో సంస్థ జిల్లా కో-ఆర్డీనేటర్స్ సంపత్‌కుమార్,ఫలోమన్‌రాజు, సామాజిక ఉద్యమనేత జి.సుబ్బరాయుడు తదితరులు పాల్గొన్నారు.

## పప్పుశనగ సస్యరక్షణ పద్ధతులు పాటించాలి

**దేవనకొండ,నవంబరు 28,ప్రభాతవార్త**

రైతులు పప్పుశనగలో సస్యరక్షణ పద్దతులు పాటించాలని వ్యవసాయాధికారి సిహెచ్ సురేష్‌బాబు అన్నారు. గురువారం దేవనకొండలో పంట పొలాలను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దాదాపు 600ఎకరాలలో పప్పుశనగ సాగు చేశారన్నారు. పప్పుశనగలో ముఖ్యంగా పచ్చురబ్బరు శనగపచ్చ పురుగు లద్దె పురుగుల ఉధృతి పూత దశలో ఉంటుందన్నారు. కావున వీటి నివారణకు క్లోరాంథానీప్రోల్(కోరాజన్)-60ఎంఎల్ ఎకరాకు లేదా క్లోరాంథానీ ప్రోల్+ ల్యాబ్డాసైహలోత్రిన్(ఆంప్లింగో)-100ఎంఎల్ ఎకరాకు లేదా టేట్రా నిలిప్రోల్(వయోగో) -100ఎంఎల్ ఎకరాకు పిచికారి చేసుకోవాలన్నారు. అలాగే సెనగలు 30-40రోజుల దశలో మొక్కలు అక్కడక్కడ పసుపురంగుకు మారి చనిపోతాయన్నారు. దీని నివారణకు కార్బండిజమ్(బావిష్టిన్)-2గ్రాములు లీటరు నీటికి లేదా సాఫ్ 2గ్రాములు లీటరు నీటికి కలిపి పిచికారి చేసుకోవాలన్నారు. అలాగే వాతావరణంలో మార్పుల కారణంగా సెనగ మరియు వాములో ఆకులు పసుపుపచ్చగా మారుతున్నాయని దీనిని తగ్గించడానికి ఎకరాకు ఒక కిలో(13-0-45)మరియు ఫార్ములా4అరకిలో కలిపి మొక్కలు తడిచేలాగా పిచికారి చేసుకోవాలన్నారు. అదేవిధంగా మండలంలోని రైతులందరు రబీలో తమ పంటలకు ఇన్సూరెన్స్ చేసుకోవాలని కోరారు. వేరుశనగ-రూ.480,పప్పుశనగ-రూ.420,జొన్న-రూ.297,ఉల్లి రూ.1350,టమోటో-రూ.1500లు చెల్లించి ఇన్సూరెన్స్ చేయించుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఏఈఓలు రంగన్న,అబ్దుల్ సలాం,మల్లికార్జున,రైతులు పాల్గొన్నారు.

## రంగనాథస్వామి దేవాలయంలో తలనీలాల వేలంపాట

**మద్దికెర,నవంబరు 28,ప్రభాతవార్త**

మండల పరిధిలోని పెరవలి గ్రామంలో వెలసిన శ్రీ రంగనాథ స్వామి దేవాలయంలో గురువారం తలనీలాల వేలంపాట నిర్వహించినట్లు దేవాదాయ శాఖ పర్యవేక్షణ అధికారి వెంకటేశ్వర్లు, కార్యనిర్వాహణాధికారి వీరయ్యలు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తలనీలాల పోగు చేసుకొను హక్కుకు గత ఏడాది వేలంపాట రూ.8,40,600లు పలుకగా ఈ ఏడాది రూ.8,48,000లకు పాటపాడగా గత ఏడాది కంటే ఈ ఏడాది రూ.7400లు ఆదాయం వచ్చినట్లు తెలిపారు. టెంకాయలు,తమలపాకుల వేలంపాట నిర్వహించగా గత ఏడాది కంటే తక్కువ ధర పోయినందున టెంకాయలు,తమలపాకుల వేలం వాయిదా వేసినట్లు తెలిపారు. టెంకాయ చిప్పలు ప్రోగు చేసుకునే హక్కుకు గత ఏడాది రూ.33వేలు పోగా ఈ ఏడాది వేలంలో రూ.60వేలు పలకడంతో గత ఏడాది కంటే ఈ ఏడాది రూ.27వేలు ఆదాయం వచ్చిందన్నారు. శ్రీ స్వామి వారి ఫోటోలు విక్రయించుకొను హక్కుకు గత రూ.65వేలు పోగా ఈ ఏడాది రూ.74వేలు పలకడంతో ఈ ఏడాది రూ.9వేలు ఆదాయం వచ్చిందన్నారు. బియ్యం,బేడలు విక్రయం ఒక కేజీ 22రూపాయల15పైసలు ప్రకారం 1354కేజీలకు రూ.29991లు ఆదాయం వచ్చిందని తెలియజేశారు. ఈ వేలంలో గ్రామ పెద్దలు,ప్రజలు,అర్చక స్వాములు కె రంగస్వామి పాల్గొన్నారు.

## బడుగుబలహీనవర్గాల ఆశాజ్యోతి మహాత్మాజ్యోతిరావుపూలే

**- జెడ్పీటిసి పుల్యాల దివ్య**

**పగిడ్యాల, నవంబరు 28 ప్రభావార్త :** బడుగు బలహీనవర్గాల ఆశాజ్యోతి మహాత్మజ్యోతిరావు పూలే అనీ జెడ్పీటిసి పుల్యాల దివ్య అన్నారు. మండల కేంద్రమైన పగిడ్యాలలో గురువారం మహాత్మజ్యోతిరావు పూలే 135వ వర్థంతి సందర్భగా ఆయన చిత్రపటానికి సర్పంచ్ పెరుమాల శేషన్న పూలమాలలువేసిఘనంగా నివాళ్లుఅర్పించారు. ఈ సందర్భగా జెడ్పీటిసి పుల్యాల దివ్య , వైఎస్ఆర్‌సిపి మండల అధ్యక్షుడు పుల్యాల నాగిరెడ్డి, సర్పంచ్ పెరుమాల శేషన్న, మాట్లాడుతూ భారతదేశంలో మొట్ట మొదట బాలికల కోసం పాఠశాలను మహాత్మజ్యోతిరావు పూలే 1848లో పూణేలో ప్రారంభించారన్నారు. అదేవిధంగా వితంతువుల కోసం గృహాన్నికూడా స్థాపించాడనీ, విద్యప్రాముఖ్యతను గుర్తించి తన భార్య సావిత్రిబాయి పూలేకు చదువునేర్పించి భారతదేశంలో మొదటి ఉపాధ్యాయురాలుగా చేసి పాఠశాలను ప్రారంభించిన ఘనత మహాత్మజ్యోతిరావు పూలేకు దక్కుతుందన్నారు. బడుగుబలహీన వర్గాల అభివృద్ధి కోసం నిరంతరం కృషిచేసి తన జీవితాన్ని త్యాగం చేసిన త్యాగధనుడు మహాత్మాజ్యోతిరావు పూలే అనీ ఆయన సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ పెరుమాల శేషన్న, వైఎస్ఆర్‌సిపి నాయకులు పెద్దిరెడ్డి భాస్కరెడ్డి, రాయపు గంగాధరెడ్డి, శేనారెడ్డి, రాఘవరెడ్డి, రాయపు సీతారామిరెడ్డి, పెరుమాళ్ల సుధాకర్, శేషన్న, ఇబ్రహీం, వెంకటేశ్వర్లు, అవుల వెంకటేశ్వర్లు, మధునాయుడు, సురేష్ నాయుడు, తదితరులు పాల్గొన్నారు.

## బీరవోలులో టిడిపి సభ్యత్వం ముమ్మరం మాజీ జెడ్పీటిసి చిమ్మె బిచ్చన్న

**పగిడ్యాల, నవంబరు 28, ప్రభాతవార్త :**

పగిడ్యాల మండలం బీరవోలు గ్రామంలో మాజీ జెడ్పీటిసి చిమ్మె బిచ్చన్న, బి. జయరాఘవనాయుడు ఆధ్వర్యంలో గురువారం టిడిపి సభ్యత్వ నమోదు కార్యక్రమం ముమ్మరంగా చేపట్టారు. ఈ సందర్భగా వారు మాట్లాడుతూ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలకు ఆకర్షితులై సభ్యత్వం నమోదు చేసుకోవడానికి ఆశక్తి చూపుతున్నారన్నారు. నంద్యాల పార్లమెంటు సభ్యురాలు టిడిపి ఫ్లోర్‌లీడర్ డాక్టర్ బైరెడ్డి శబరి నాయకత్వంలో యువకులు పనిచేసేందుకు ముందుకు వస్తున్నారన్నారు. టిడిపి సభ్యత్వం ఉన్నవారు అనుకోకుండా ప్రమాదానికి గురైన అంగవైకల్యం చెందినా వారి కుటుంబానికి ఆదుకునేందుకు భీమా సౌకర్యం రూ. 5లక్షలు అందజేస్తుందన్నారు. ఆదేవిధంగా సహజమరణం అయితే రూ. 10వేలు అందజేయం జరుగుతుందన్నారు. పార్టీలకు అతీతంగా విద్యాభివృద్ధి కోసం టిడిపి ఆధ్వర్యంలో ప్రత్యేకంగా ఎన్‌టిఆర్ స్కూల్ ద్వారా నిరుపేద విద్యార్థులు చదవుతుకునే అవకాశం కల్పిస్తుందన్నారు. బీరవోలు గ్రామంలో టిడిపి సభ్యత్వం స్వీకరించేందుకు గ్రామస్తులు ఉత్సా హం చూపుతున్నారనీ మాజీ జెడ్పీటిసి చిమ్మె బిచ్చన్న బి.జయరాఘవనాయుడు తెలిపారు. ఈ కార్యక్రమంలో వంగల రమణారెడ్డి, కర్ణం శ్రీనివాసులు, ఈడిగె చెన్ను, వెంకటేశ్వర్లు, తెలుగు శ్రీనివాసులు, అడ్డాకుల వెంకటేశ్వర్లు, వనముల ఎర్రన్న, తిక్కస్వామి తదితరులు పాల్గొన్నారు.

# ఆ నకిలీ అసిస్టెంట్ బిల్ కలెక్టర్ పై చర్యలేవి..!

- నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తున్న పంచాయతీ సెక్రటరీ
- తనకేమి పట్టన్నట్లు వ్యవహరిస్తున్న ఆ అధికారి
- చర్యలు తీసుకోకపోవడంలో అంతర్యమేమిటి
- పేపర్‌లో వార్తలు వచ్చినంత మాత్రాన నన్ను ఎవరు ఏమి చేసుకోలేరు




**ఆలూరు రూరల్, నవంబర్28, ప్రభాతవార్త:** గత మూడు రోజుల నుండి ఆలూరు గ్రామ పంచాయతీలో ఉన్నటువంటి నకిలీ అసిస్టెంట్ బిల్ కలెక్టర్ పై రెండు రోజుల నుండి పేపర్‌లో వార్తలు ప్రచురితమవుతున్నపటికి ఇటు పంచాయతీ సెక్రటరీ అటు జిల్లా ఉన్నతాధికారులు ఆయన పై చర్యలు తీసుకోకపోగా కనీసం విచారణకు కూడా ఆదేశించకపోవడం కొన్ని అనుమానాలకు దారితీస్తుంది. అయితే ఇందులో కార్యాలయంలో పనిచేసే కొంత మంది సిబ్బంది ఆ నకిలీ అసిస్టెంట్ బిల్ కలెక్టర్‌కు అండదండలు ఉన్నట్లు సమాచారం. దీనికి తోడు పేపర్‌లో వచ్చిన వార్తలు చూసి అధికారులు ఆయన పై చర్యలు తీసుకుంటారని వెయ్యి కళ్లతో ఎదురు చూస్తున్న బాధితులు ఆయన పై అధికారులు ఎలాంటి చర్యలు తీసుకోకపోవడంతో ఒకింత ఆశ్చర్యానికి గురవుతున్నారు. అయితే అందులో పనిచేసే కొంత మంది పారిశుద్ధ్య కార్మికులు కూడా ఆ నకిలీ అసిస్టెంట్ బిల్‌కలెక్టర్ తండ్రిని అడ్డుపెట్టుకుని తమను ఇష్టానుసారంగా మాట్లాడుతూ వేధించేవాడని అయితే ఇప్పుడు ఆయన పై పేపర్‌లో వార్తలు రావడంతో నకిలీ అసిస్టెంట్ బిల్‌కలెక్టర్ విధుల నుంచి తప్పించి పొరుగు సేవ విధానంలో పారిశుద్ధ్య కార్మికుడిగానైనా పనులు అప్పగిస్తారని చూస్తే అటువంటి చర్యలు కూడా తీసుకోకపోవడం గమనార్హం. ఇప్పటికైనా జిల్లా ఉన్నతాధికారులు స్పందించి మరి చర్యలు తీసుకుంటారో లేదో వేచి చూడాల్సింది.

# రికవరీలతో బాధితులకు.. న్యాయం

: నేర సమీక్ష సమావేశంలో జిల్లా ఎస్పీ
: సైబర్ నేరాల కేసులపై ప్రత్యేక దృష్టి
: ప్రతిభ కనబరచిన పోలీసులకు అభినందన



**కర్నూలు, నవంబర్ 28, ప్రభాతవార్త :** ప్రాపర్టీ కేసులలో , సైబర్ నేరాల కేసులలో బాధితులకు న్యాయం చేయాలని జిల్లా ఎస్పీ జి.బిందు మాధవ్ అన్నారు. గురువారం స్థానిక జిల్లా పోలీసు కార్యాలయంలోని వ్యాస్ ఆడిటోరియంలో జిల్లాలోని డిఎస్పీలు, సిఐలు, ఎస్సైల తో జిల్లా ఎస్పీ నేర సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ పోలీసు అధికారులతో మాట్లాడారు. కర్నూలు , పత్తికొండ , ఆదోని , ఎమ్మిగనూరు సబ్ డివిజన్ లో దీర్ఘకాలంగా ఉన్న పెండింగ్ కేసుల గురించి సమీక్షించి ఆరా తీశారు. పోలీసుస్టేషన్ల వారీగా కేసుల పెండింగ్ కు గల కారణాలను అడిగి తెలుసుకున్నారు. 2022 , 2023, 2024 సంవత్సరాల వారీగా చాలా కాలంగా ఉన్న పెండింగ్ కేసుల వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఇయర్ ఎండింగ్ లో ప్రాపర్టీ కేసులలో రికవరీ శాతం పెంచాలన్నారు. యుఐ కేసులు తగ్గించాలన్నారు. ఎవరినైనా అరెస్టు చేసే ముందు అరెస్టుకు సంబంధించిన విషయాలను తెలియజేయలన్నారు. పోక్సో కేసులలో, పెండింగ్ ట్రయల్ కేసులలో అసిస్టెంట్ పబ్లిక్ ప్రాసిక్యూటర్లతో మాట్లాడి ముద్దాయిలకు శిక్షలు పడే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. లోక్ అదాలత్ లో కాంపౌండబుల్ కేసులు తగ్గించాలన్నారు . విజిబుల్ పోలీసింగ్ కు ప్రాధాన్యత ఇవ్వాలన్నారు.

**పోలీసులకు అభినందన..** ప్రాపర్టీ కేసులలో , వార్షిక ఫైరింగ్ సాధనలో ప్రతిభ కనబరచిన పోలీసు అధికారులను, సిబ్బందిని జిల్లా ఎస్పీ అభినందించారు. ప్రశంసాపత్రాలు అందజేశారు. ఈ నేర సమీక్షా సమావేశంలో అడిషనల్ ఎస్పీ అడ్మిన్ జి .హుస్సేన్ పీరా, ఎ ఆర్ అడిషనల్ ఎస్పి కృష్ణమోహన్, లీగల్ అడ్వైజర్ మల్లికార్జున రావు, డిఎస్పీలు జె. బాబు ప్రసాద్, సోమన్న, వెంకట్రామయ్య, ఉపేంద్రబాబు, ట్రైనీ డిఎస్పీ ఉష శ్రీ మరియు సిఐలు , ఎస్సైలు పాల్గొన్నారు.

## జ్యోతిరావ్ పూలే జీవితం అందరికి ఆదర్శం

- మాజీ ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి



**బనగానపల్లె, నవంబర్28, ప్రభాతవార్త:** బనగానపల్లె పట్టణంలోని వైఎస్సార్‌సీపీ కార్యాలయంలో మహాత్మా జ్యోతిరావ్ పూలే 134వ వర్ధంతిని బనగానపల్లె మాజీ ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి, అవుకు మండల వైఎస్సార్‌సీపీ కన్వీనర్ కాటసాని తిరుపాల్‌రెడ్డిలు గురువారం నిర్వహించారు. ముందుగా వారు మహాత్మా జ్యోతిరావ్ పూలే చిత్రపటానికి పూలమాలలువేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి మాట్లాడుతూ సామాజిక వేత్త, ఉద్యమకారుడు, సంఘ సేవకుడైన మహాత్మా జ్యోతిరావ్ పూలే తన జీవితంలో అనేక అటుపోట్లను ఎదుర్కొని భారతదేశంలో అంటరానితనం రూపు మాపేందుకు కృషి చేశారన్నారు. ఎన్నో అవమానాలను, దాడులను, ఎదుర్కొన్నారని వారి త్యాగాలు, పోరాటాల ఫలితాలను నేడు నిమ్న వర్గాలు, అణగారిన వర్గాల వారికి ఎంతో మేలు చేస్తున్నయన్నారు. భారతదేశంలో అంటరానితనం, కులవివక్ష నిర్మూలనకు మహిళోద్ధరణకు కృషిచేసిన గొప్ప సామాజిక వేత్త జ్యోతిరావ్ పూలే జీవితాన్ని ఆదర్శంగా, స్ఫూర్తిగా తీసుకోవాలని ఆయన పిలుపు నిచ్చారు. బీసీలకు అత్యంత ప్రాధాన్యత ఇచ్చిన పార్టీ వైఎస్సార్‌సీపీ అని తెలిపారు. ఏపీలో కూటమి ప్రభుత్వం వైఫల్యం, వేధింపుల పర్వమని తెలిపారు. ప్రజలకు ఇస్తానన్న సూపర్‌సిక్స్ పథకాలు ఎక్కడ అని విమర్శించారు. 18 సంవత్సరాల మహిళలకు ప్రతినెల ఇస్తానన్న రూ.1800లు ఎక్కడ అని ఆయన ప్రశ్నించారు. అన్ని వర్గాల ప్రజలను కూటమి ప్రభుత్వం మోసం చేసిందన్నారు. వైసీపీ నాయకులు సిద్దంరెడ్డి రాంమోహన్‌రెడ్డి, సన్నల జనార్దన్‌రెడ్డి, తోట బుచ్చిరెడ్డి, జిల్లెల్ల శంకర్‌రెడ్డి, బండి బ్రహ్మానందరెడ్డి, సుధాకర్‌రెడ్డి, కృష్ణారెడ్డి, జిల్లెల్ల శివరామిరెడ్డి, కుమ్మరి సురేష్, ఖానిక్, వెంకటసుబ్బయ్య, నాగేంద్ర పాల్గొన్నారు.

## ఆత్మకూరు పురపాలక సంఘానికి ఇన్నర్ రింగ్ రోడ్డు అభివృద్ధికి నిధులు కేటాయింపు

: రూ " 1. కోటి 39 లక్షలు 15వ ఆర్థిక సంఘం నిధులు పట్టణాభివృద్ధి..
: శ్రీశైలం నియోజకవర్గం ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్ రెడ్డి సహకారంతో అభివృద్ధి



**ఆత్మకూరు నవంబర్ 28 ప్రభాతవార్త :** పురపాలక సంఘ అభివృద్ధికి శ్రీశైలం నియోజకవర్గం ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్ రెడ్డి సహకారంతో రూ, 1 కోటి 39 లక్షలు 15వ ఆర్థిక సంఘం నిధులతో ఇన్నర్ రింగ్ రోడ్డు అభివృద్ధి పనులు త్వరలో చేపడుతున్నామని ఆత్మకూరు పురపాలక సంఘం చైర్మన్ డాక్టర్ మారుఫ్ ఆసియా మున్సిపల్ కో ఆప్షన్ సభ్యులు ఎం.ఎ. రషీద్ లు తెలిపారు గురువారం పట్టణంలోని మున్సిపల్ కార్యాలయంలో చైర్మన్ అధ్యక్షతనంలో జరిగిన సాధారణ కౌన్సిల్ సమావేశంలో 10 అంశాలు కౌన్సిలర్ల ముందు అజెండా ప్రవేశపెట్టిగ అందులో 10 అంశాలను కౌన్సిల్ తీర్మానం ఆమోదం తెలిపింది అని అన్నారు ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన సమావేశంలో మున్సిపల్ చైర్మన్ ఎం ఎ రషీద్ లు మాట్లాడుతూ కేజీ రోడ్డు నుంచి తిక్కయ్య స్వామి దర్గా మసీదు వరకు,రూ" 1. కోటి,20 లక్షలతో ఇన్నర్ రింగ్ రోడ్డు పనులు త్వరలో ప్రారంభిస్తున్నట్లు తెలిపారు ఆ పనులకు కావాల్సిన నిధులను మొదటి విడతలో కౌన్సిల్ తీర్మానంలో ఆమోదం తెలపడం జరిగిందన్నారు ముఖ్యంగా పట్టణ ప్రజలకు డ్రైనేజీ కాలువలు అంతర్గత సి.సి రోడ్లు పారిశుద్ధ్య పనులపై ప్రత్యేక శ్రద్ధ తీసుకొని పట్టణ ప్రజలకు అన్ని విధాలుగా కృషి చేస్తామని సూచించారు చేతి పంపులు బోర్లు కొత్తగా వేసుకునేందుకు రూ"19 లక్షలు నిధులు కేటాయించడం జరిగిందన్నారు ఓవర్ హెడ్ ట్యాంకులకు నిచ్చెన మరమ్మత్తుల పనులు చేపట్టేందుకు రూ" 2, లక్షలు చేపట్టే పనులకు ఆమోదించారు పట్టణంలోని కొండ గార్డెన్ సమీపంలో




మున్సిపాలిటీ స్థలంలో మహిళలకు పురుషులకు వాకింగ్ వెళ్లే వారికి జిమ్ పరికరాలను 6,లక్షల 50 వేల తో కొనుగోలు చేసేందుకు నిధులు కేటాయించడం జరిగిందని తెలిపారు ఈ సమావేశంలో మున్సిపల్ కమిషనర్ రమేష్ బాబు, మేనేజర్, ఆర్ ఐ నాగబ్రహ్మం, టిపిఒ రామకృష్ణ,ఏఈ షాహిద్ భాష, ఇన్వర్మెంటు ఏ ఈ ఓబులేష్, వర్క్ ఇన్స్పెక్టర్ రాజేష్, మున్సిపల్ వైస్ చైర్మన్ రాజగోపాల్, వార్డు కౌన్సిలర్లు సుగుణమ్మ, పాణ్యం పార్వతి, లక్ష్మమ్మ,ఖైరున్ బి, గౌస్ లాజం, యూనిస్, మారుబోతుల విజయ్, రంగస్వామి, మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

## సంక్రాంతి నాటికి గుంతలు లేని రాష్ట్రాన్ని చూస్తాం

**నంద్యాల,నవంబరు 28,ప్రభాతవార్తప్రతినిధి**



సంక్రాంతి నాటికి మన రాష్ట్రంలో గుంతలు కనిపించ వని అ రోజు గుంతలు లేని రాష్ట్రాన్ని చూస్తామని రాష్ట్ర రోడ్డు భవనాలు, పెట్టుబడులు, మౌళిక వసతుల శాఖ మంత్రి బిసి జనార్ధనరెడ్డి అన్నారు. గురువారం అన్నయ్య జిల్లా కేంద్రమైన రాజంపేటకు అయన చేరుకున్నారు. అయన అక్కడకు చేరుకోగనే అక్కడి నాయకులు బారీ గజమాలతో బిసికి స్వాగతము పలికారు. అనంతరము అయన అర్‌అండ్‌బి అతిథిగృహంలో అదికారులతో మాట్లాడారు. అక్కడ రోడ్లు గుంతలు పడ్డ చిత్రాలను తిలకించారు. అయన అ జిల్లాకు ఇంచార్జి మంత్రితో పాటు రోడ్డు భవనాలు శాఖ మంత్రి కావడముతో అన్ని శాఖల అదికారులు హాజరు కావడముతో వారితో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్బముగా బిసి మాట్లాడుతూ గత పాలకుల నిర్లక్ష్యంతో మన రోడ్ల దుస్థితిని కళ్లారా చూశాము కదా అందుకే వాటిని యుద్ధప్రతిపదికను ఎన్ని కష్టాలున్న కరూ 870 కోట్లు కేటాయించి మరమ్మత్తులు చేస్తున్నామని చెప్పారు. వచ్చే ఏడాది అంటే సంక్రాంతి నాటికి మనం గుంతలు లేని ఎపిని చూడబోతున్నామని అయన చెప్పారు.అనంతరము మంత్రి బిసికి అక్కడి నాయకులుఅంబేద్కరు చిత్రపటాన్ని అందించారు.

## దస్తగిరయ్యస్వామి దర్గా పున:నిర్మాణం

- దర్గా పున: ప్రతిష్ట కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే
- దస్తగిరయ్యస్వామికి ప్రత్యేక పూజలు నిర్వహించిన ఎమ్మెల్యే



**గడివేముల, నవంబర్28, ప్రభాతవార్త;** మండలకేంద్రమైన గడివేములలోని మహమ్మద్ సుభాని (దస్తగిరయ్య) స్వామి దర్గా పున: ప్రతిష్ట కార్యక్రమం గురువారంనాడు అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాణ్యం నియోజకవర్గ ఎమ్మెల్యే గౌరు చరితారెడ్డి హాజరై స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. చక్కెర, టెంకాయ చదివింపులు చదివించారు. గ్రామ ప్రజల ఆధ్వర్యంలో గ్రామప్రజల సహకారంతో శిథిలావస్థ అయిన దర్గాను గురువారం పున: ప్రతిష్టాపన చేయడం సంతోషంగా ఉందన్నారు. దర్గా చుట్టూ నూతనంగా మినార్‌లు ఏర్పాటు చేసి దస్తగిరయ్యస్వామి దర్గాను సుందరంగా నిర్మించారు. పున: ప్రతిష్ట కార్యక్రమానికి హాజరైన దాదాపు 3 వేల మంది భక్తాదులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ దేశం సత్యనారాయణరెడ్డి, నరేంద్రరెడ్డి, రమణారెడ్డి, రిటైర్డ్ ఆర్మీ జమాల్, షఫీ తదితరులు పాల్గొన్నారు.

## రీ-సర్వే సమస్యలు త్వరితగతిన పరిష్కరించాలి

- సబ్‌కలెక్టర్ మౌర్యభరద్వాజ్



**కల్లుదేవకుంట(మంత్రాలయం), నవంబర్ 28,ప్రభాతవార్త:** మండలంలోని రీ-సర్వే జరిగిన గ్రామాల్లో రైతులు ఎదుర్కొంటున్న భూసమస్యలను త్వరితగతిన పరిష్కరించాలని సబ్ కలెక్టర్ మౌర్యభరద్వాజ్ రెవిన్యూ అధికారులను ఆదేశించారు. గురువారం మండల పరిధిలోని కల్లుదేవకుంట గ్రామంలో రీ-సర్వే జరిగిన రైతుల పొలాలను పరిశీలించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామసభలో వచ్చిన భూసమస్యలు,కొలతల్లో హెచ్చుతగ్గులు,సర్వేనంబర్ తప్పులు,చెక్‌బందీలపై అభ్యంతరాలు,జాయింట్ ఎల్‌పిఎంలు తదితర భూసమస్యలను వేగవంతంగా పరిష్కరించాలని అధికారులకు ఆదేశాలు జారీచేశారు.అనంతరం రైతులు పండించిన పత్తిపొలాలను పరిశీలించారు. రైతుల ఎదుర్కొంటున్న సమస్యలను అడిగి తెలుసుకున్నారు.అదేవిధంగా తహశీల్దార్ కార్యాలయంలో విఆర్‌ఓలు,గ్రామ సర్వేయర్‌లకు ప్రత్యేక సమావేశం నిర్వహించారు.పిజిఆర్‌ఎస్‌లో వచ్చే సమస్యలను కూడా వేగవంతంగా పరిష్కరించాలని కోరారు.ఈ కార్యక్రమంలో తహశీల్దార్ సల్కాపురం రవి,డిటి గురురాజారావు,ఆర్‌ఐ ఆదాము,మండల సర్వేయర్ అశోక్ విఆర్‌ఓలు భీమన్నగౌడ్,భీమయ్య,నరసప్ప, ఆనందు,ప్రభాకర్,రాజు, నాగేష్,శ్వేత,హరిత,పుష్పలత తదితరులు పాల్గొన్నారు.

## నిధులు మంజూరు చేసి.. రైతాంగాన్ని ఆదుకోవాలి..!

- డిప్యూటీ సిఎం పవన్‌కళ్యాణ్‌ను కోరిన మాజీ మంత్రి మారెప్ప



**ఆలూరు, నవంబరు 28,ప్రభాతవార్త** కర్నూలు జిల్లాలో పూర్తిగా వెనుకబడిన ఆలూరు నియోజకవర్గ అభివృద్ధిపై దృష్టి సారించాలని రాష్ట్ర డిప్యూటీ సిఎం పవన్‌కళ్యాణ్‌ను గురువారం ఢిల్లీలో మాజీ మంత్రి మూలింటి మారెప్ప కలిసి విన్నవించారు. ఈ సందర్బంగా మాజీ మంత్రి మారెప్ప మాట్లాడుతూ ఆలూరు నియోజకవర్గం ఎన్నో ఏళ్ల నుండి అభివృద్దికి నోచుకోక పూర్తిగా వెనుకబడిందన్నారు. ఆలూరు నియోజకవర్గంలో తాగునీటి సమస్య తీవ్రంగా ఉందన్నారు. రహదారులు అధ్వానంగా ఉన్నాయని రహదారుల్లో ఆర్టీసీ బస్సులు నడపలేక బస్సుల రాకపోకలు నిలిపివేసిన సంఘటనలున్నాయన్నారు. జీవనోపాధి కోసం తమ పిల్లలతో ఇతర రాష్ట్రాలకు వలసలు వెళుతున్నారన్నారు. నియోజకవర్గంలో అర్థాంతరంగా ఆగిపోయిన వేదావతి,నగరడోన ప్రాజెక్టులకు వెంటనే నిధులు మంజూరు చేసి రైతాంగాన్ని ఆదుకోవాలని డిప్యూటీ సిఎం పవన్‌కళ్యాణ్‌ను కోరినట్లు మాజీ మంత్రి మారెప్ప తెలిపారు. అందుకు డి.సి పవన్‌కళ్యాణ్ సానుకూలంగా స్పందించినట్లు తెలిపారు.

## బిసి సంక్షేమ సంఘం ఆద్వర్యంలో జ్యోతిరావు పూలే వర్ధంతి



**ఆదోని,నవంబరు 28,ప్రభాతవార్త** జాతీయ బిసి సంక్షేమ సంఘం ఆద్వర్యంలో గురువారం మహాత్మ జ్యోతిరావు పూలే 133వ వర్ధంతి ఘనంగా నిర్వహించారు. ముందుగా జ్యోతిరావు పూలే చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. బిసి సంఘం నాయకులు బి నీలకంతప్ప,ఎండి బసవరాజ్ స్వామి,సాకరే మల్లేశ్వరరావు,వై సాయినాథ్‌లు మాట్లాడుతూ దేశచరిత్రలోనే బిసి,ఎస్‌సి,ఎస్‌టి,దళిత కులాలకు విద్య,అభివృద్ధి,సామాజికంగా,ఆర్థికంగా చేయూతనిచ్చి బిసిల అభివృద్ధి కొరకు పాటుపడిన వ్యక్తి జ్యోతిరావు పూలే అని కొనియాడారు. దేశంలోని అన్ని రాష్ట్రాల్లో బిసి కుల గణన జరిపించి రిజర్వేషన్,ప్రైవేటు సంస్థలలో కూడా రిజర్వేషన్లు,ప్రమోషన్లు కల్పించాలన్నారు. రసాలే గోవిందరావు,కొళ్ల ఆంజనేయులు, మురళీధరగౌడ్, విరుపాక్షి,మంజునాథ్, కుమారస్వామి, రాముడు, గురుదేవ్,రత్నయ్య,జమీర్,దాదాభాష తదితరులు పాల్గొన్నారు.

## ఐదేళ్లలో చేయలేని అభివృద్ధిని ఐదు నెలల్లో చేస్తున్నాము

: మిడుతూరు ఎత్తిపోతల కోసం అసెంబ్లీలో గళం విప్పాను ఎమ్మెల్యే



**మిడుతూరు, నవంబర్ 28, ప్రభాతవార్త :** రాష్ట్రంలో వైసీపీ ప్రభుత్వం ఐదేళ్లలో చేయలేని అభివృద్ధిని తాము ఐదు నెలల్లోనే చేస్తున్నామని, మిడుతూరు మండలానికి ఎత్తిపోతల పథకం కోసం తాను అసెంబ్లీలో గళం విప్పానని నందికొట్కూరు నియోజకవర్గ ఎమ్మెల్యే గిత్తా జయసూర్య అన్నారు. గురువారం తలముడిపి చెక్‌పోస్టు నుంచి నందికొట్కూరు పట్టణంలో వరకు డబుల్ లైన్ బిటి రోడ్డు పనులను ఎమ్మెల్యే జయసూర్య ప్రారంభించారు. ఈ సందర్భంగా జయసూర్య మాట్లాడుతూ వైసీపీ హయాంలో రహదారులను పట్టించుకోకపోవడంతో ప్రజలు చాలా ఇబ్బందులకు గురయ్యారన్నారు. రాష్ట్రంతో పాటు నందికొట్కూరు నియోజకవర్గంలో కూడా ఏ గ్రామానికి వెళ్లాలన్నా కూడా రహదారులు అధ్వాన్నంగా మారడంతో ప్రజలు విసుగు చెందారన్నారు. మిడుతూరు మండల కేంద్రం సమీపంలోని విద్యుత్ సబ్‌స్టేషన్ నుంచి ఉన్న నంద్యాల రహదారి అయితే ప్రయాణికులకు నరకప్రాయంగా మారిందన్నారు. రహదారుల అధ్వాన్నంపై నాటి ప్రభుత్వం దృష్టి సారించకపోవడాన్ని ప్రజలు తీవ్రంగా తప్పు పట్టారన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు రహదారులకు నిధులు మంజూరు చేయడంతో రాష్ట్రంలోని ప్రతి చోట పనులు చకచకా జరుగుతున్నాయన్నారు. మరో ముఖ్యమైన విషయం ఏమిటంటే వైసీపీ హయాంలో పనులు చేయాలంటే కాంట్రాక్టర్లు హడలి పోయేవారన్నారు. అందుకు కారణం నిధులు మంజూరు చేయకుండా పనులు చేయమంటే వారు ఎలా చేస్తారని ప్రశ్నించారు. కానీ నేడు కాంట్రాక్టర్లు పనులు చేసేందుకు ముందుకు వస్తున్నారన్నారు. ప్రజా సంక్షేమం కోసం కూటమి ప్రభుత్వం ఎక్కడా నిర్లక్ష్యం చేయడం లేదన్నారు. అన్నింటికంటే ముఖ్యంగా మిడుతూరు మండలంలో ఎత్తిపోతల పథకం కోసం మండల ప్రజలు అందరూ ఎదురు చూస్తున్నారని, తాను ఈ విషయాన్ని ఇటీవల జరిగిన అసెంబ్లీ సమావేశాల్లో ప్రస్తావించానన్నారు. మిడుతూరు మండలం మీదుగానే అనేక నీటి వనరులు ఇతర ప్రాంతాలకు తరలి వెళ్తున్నా ఇక్కడి రైతాంగానికి మాత్రం అవి ఏమాత్రం ఉపయోగపడడం లేదని, సుదూర ప్రాంతానికి నీరు తరలిస్తూనే మిడుతూరు మండలానికి ఎత్తిపోతల పథకం మంజూరు చేయాలని అసెంబ్లీ సాక్షిగా తాను విన్నవించానన్నారు. ఈ దిశగా అడుగులు పడితే మిడుతూరుకు తాగు, సాగునీరుకు కొరత ఉండదన్నారు. మిడుతూరు మండల టీడీపీ కన్వీనర్ కాతా రమేష్‌రెడ్డి మాట్లాడుతూ తెదేపా హయాంలో అభివృద్ధి పనులు శరవేగంగా జరుగుతున్నాయన్నారు. ఇందుకు ఉదాహరనే తలముడిపి నుంచి నందికొట్కూరు వరకు డబుల్ రోడ్డు నిర్మాణం పనులు ప్రారంభం కావడమేనన్నారు. ప్రజలు కూడా పనులు చేసే ప్రభుత్వాన్ని గుర్తించుకోవాలన్నారను. ఐదేళ్ల వైసీపీ పాలనలో ఎలాంటి అభివృద్ధి జరుగలేదన్నారు. ఈ కార్యక్రమంలో తెదేపా నాయకులు మాండ్ర సురేంద్రనాథరెడ్డి, వంగాల శివరామిరెడ్డి, రామేశ్వరరెడ్డి, వీరం ప్రసాదరెడ్డి, సర్వోత్తమరెడ్డి, మనోహరరెడ్డి, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

## ఘనంగా మహాత్మా జ్యోతిరావు పూలే వర్ధంతి



**కర్నూలు అర్బన్, నవంబర్ 28, ప్రభాతవార్తః** మహాత్మాజ్యోతిరావు పూలే వర్ధంతిని పురస్కరించుకొని కల్లూరు అర్బన్ 29వ వార్డులో ఆయన విగ్రహానికి వైఎస్సార్‌సీపీ నంద్యాల జిల్లా అధ్యక్షులు కాటసాని రాంభూపాల్‌రెడ్డి, నగర మేయర్ బి వై రామయ్యలు పూలమాలలు వేసి ఘనంగా నివాళ్లు అర్పించారు. వారు మాట్లాడుతూ మహాత్మాజ్యోతిరావు పూలే వెనకబడిన కులాల అభ్యున్నతి కోసం కృషి చేసిన మహనీయులు, సామాజిక ఉద్యమకాలు, విద్యాభివృద్ధికి ఎంతో కృషిచేసిన మహనీయులు, మార్గదర్శ మహాత్మాజ్యోతిరావు పూలే అన్నారు. కార్యక్రమంలో నగర మేయర్ బి వై రామయ్య, డిప్యూటి మేయర్ సిద్దా రేణుక, వైఎస్సార్‌సీపీ కార్పొరేటర్లు, నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# అనుమతి లేని, భవనాలు-డంప్‌యాడు నుండి వచ్చే పోగపై.. గరంగరం

: వార్డు పర్యటన వివరాలు తెలుపండి బాబోయ్ : సభ్యుల మొర
: నేను రోజుకు 20వార్డులు తిరుగుతా..? వారందరికి ఫోన్ చెయ్యలేను : కమీషనరు
: ఇగోలకు పోకండి - అందరం కలిసి అబివృద్ధికి దోహదపడుదాం








**నంద్యాల, నవంబరు 28, ప్రభాతవార్తప్రతినిధి:** నంద్యాల మున్సుపాల్టిలోని పివి నగరు వద్ద ఉన్న డంప్‌యాడు నుండి వస్తున్న పొగవల్ల వార్డులో మనుషులు ప్రాణాలుకు ముప్పువాటిల్ల తుందని,ఫరూక్ నగరులో కట్టుతున్న భవనము అనుమతి ఉందా ఉంటే చెప్పండని తెలుగు దేశం పోరంలీడరు, నేను కట్టుతున్నానిన హైకోర్టును నాకు నోటీ వచ్చిందని నేను కాంట్రాక్టరునా, అంటు వైసిపి తెలుగుయ దేశం కౌన్సులర్లు నాగార్జున. మాబువలి, వైసిపి కౌన్సులరు కలాంల మాటలతో మున్సుపల్ సమావేషము గరం గరంగా సాగింది గురువారము నంద్యాల మున్సుపల్ సమావేషము చైర్మన్ మాబున్నీసా అద్యక్షన ఉదయం 11గంటలకు నిర్వహించారు. ఈనందరక్భముగా అజెండా ప్రకారముయ అజెండాను చదివివినిపించారు. అనంతరనము ప్రశ్నఅవరుల సభ్యులు అసక్తికర విషయాలు లేవనెత్తారు. అజెండాపై కొందరు అభ్యంతరము వ్యక్తం చేశారు గతంలో చేపట్టిన పనులను నిలిపి వేయాలని అఝెండాలో పొందుపరచగా దానిపై పలువకు అభ్యంతరము చేపట్టారు. దీనితో దానిని చైర్మన్ వాయిదా వేశారు.అనంతము ఒకటవ వార్డు కౌన్సులరు పిచుక నాగార్జున మాట్లాడుతూ మావార్డు వద్ద ఉన్న డంప్‌యాడు వల్ల మనుషుల ప్రాణాలకు హాని జరుగుతుందని ఒక సిమెంటు కర్మాగారము చెత్తను కొనుగోలు చేస్తారని చెప్పారు.అ విసయము ఏమైందని ప్రశ్నించారు. దీనితో కమీసరనరు నిరంజన్‌రనెడ్డి సమాదానము ఇస్తు పోడి,తడి చెత్తను వేరు చేసి ఇవ్వాలని కోరడముతో ప్రస్తుతామని వారు కొనుగోలు చేయలేదని చెప్పారు. అలాగే పొగ విషయంపై సమాదానము ఇస్తుఅక్కడి కొంత మంది పొడి చెత్తకు నిప్పు పెడుతుండటము వల్ల అది వస్తున్నదనివిచారణ చేస్తామని చెప్పారు.ఇది ప్రతి మీటింటు చెబుతునే ఉన్నారని నాగార్జున అన్నారు.అలాగే మీరు వార్డులో పర్యటించే సమయంలో మాకు సమాచారము ఇవ్వాలని కోరడము జరిగింది.దీనికి కమీషనరు కుదరదిన తేల్చి చెప్పారు.నేను రోజకు ఉదయానే 20వార్డులకు వెళ్లుతాను అందరికియ చెప్పాలంటే వీలుపడదని తెగేసి చెప్పారు. దీనితో నాగార్జున కలుగ చేసుకుని మేమందరము ఎందుకు మీరు 42మంది సభ్యులుగా వ్యవహరించాని అన్నారు. అలాగే కమీషనరు కలౌన్సులరుగనో, యంయల్ఎనో పోటీ చేయాలని అనుకుంటున్నారోమో అంటు వైరాగ్యంగా అన్నారు.దీనితో వ్యక్తిగతంగా అరెపనులుచెయ్యి చూపించి అడిగే తన సమాదానము ఇలాగే ఉంటుందని అన్నారు. దీనితో సభ్యులందరు కలుగ చేసుకోగాసభ గరం గరంగా మారింది.దీనితో చైర్మన్ కలుగ చేసుకుని మీరు వారు లు పర్యటించే టూర్ ప్రోగ్రాం ఇవ్వండి దాని ప్రకారము అందకరు హాజరు అవుతారని చెప్పారదీనితో వైస్ చైర్మన్ పాంపావలి కలుగ చేసుకుని ఎవరు ఇక్కడ ఇగోలకు పోవాల్సిన అవసరము లేదని అందరము నంద్యాల అబివృద్ధి కోసం శ్రమిద్దామని చెప్పారు.అనంతరము తెలుగు దేశం పోరం లీడరు మాబువలి మాట్లాడుతూ ఫరూక్ నగరులో కట్టుతున్న ఈభవనానికి అనుమతులు ఉన్నాయా. అంటు ప్రశ్నించారు దీనికి ప్లానింగ్ అదికారులు ఏదో చెప్పబోతుండగా నాకు సోదే వద్దు ఉందా.లేదా అదే కావాలని కోరారు.దీనితో అదికారులు లేదని చెప్పడముతో మరి ఎందకు నిలిపి వేయలేదని అవేషముతో అన్నారు. వారి వద్ద నుండి ఎంత ముట్టింది. ఎవరి ఎంతెంత ముట్టిందని అరోపించారు. సాయిబాబా నగరులో చిన్న ఇల్లు కట్టుతుండా అనుమతి లేదని నిలిపి వేవారు మరి దీనిని ఎందుకు నిలిపి వేయలేదని ప్రశ్నించారు. ఇలాంటివి మున్సుపాల్టిలో కోకోల్లలుగా ఉన్నాయి.వెంటనే నిలిపి వేయాలని పట్టుపట్టారు అనంతరము కౌను లరు కలాం మాట్లాడుతు మావార్డు సమస్య దానిక కాంట్రాక్టరు నేనే అంటు హైకోర్టు నుండి నాకు నోటీ వచ్చిందని నేను దానిని నిర్మాంచలేదని అన్నారు.అసలు నేను దానికి కాంట్రాక్టరునా తేల్చిచెప్పాలని పట్టుపట్టారు. దీనితో టౌవన్ ప్లానింగ్ అదికారులు కాదని చెప్పారు.